జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శనివారం 21 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 30 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్నిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో అడోబ్, ఆరామ్‌కో, ఎన్విడియా వంటి దిగ్గజాలతో సీఎం భేటీ

ఏఐ లివింగ్ ల్యాబ్స్, డిజైన్ ఇంజనీరింగ్ కేంద్రాల ఏర్పాటుపై కీలక చర్చలు

టెక్ నైపుణ్యాలున్న యువశక్తి రాష్ట్రానికి అతిపెద్ద వనరని స్పష్టం చేసిన చంద్రబాబు

పాఠశాలల్లో రోబోటిక్స్, ఏఐ ల్యాబ్స్ ఏర్పాటుకు లెగో సంస్థతో సంప్రదింపులు

# నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీగా ఏపీ






టెక్ దిగ్గజాలతో చంద్రబాబు విస్తృత చర్చలు

నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీ కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీకి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక చర్చలు జరిపారు. టెక్ నైపుణ్యాలున్న యువశక్తే రాష్ట్రానికి అతిపెద్ద వనరని, వారిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ వంటి భవిష్యత్ రంగాల్లో ప్రపంచస్థాయి నిపుణులుగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న 'ఇండియా ఏఐ–ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా పలు అంతర్జాతీయ టెక్ దిగ్గజ కంపెనీల అధినేతలతో ఆయన వేర్వేరుగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్చలు జరిపారు. ఏపీ పెవిలియన్‌లో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే, ఆరామ్‌కో ఇండియా డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ ఐతుకైర్, లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్, ఆధార్ ఫౌండర్ సీటీఓ శ్రీకాంత్ నాదముని, ఖోస్లా వెంచర్స్ ఎండీ వినోద్ ఖోస్లా వంటి ప్రముఖులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో భేటీ సందర్భంగా, ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చడమే తన లక్ష్యమని చంద్రబాబు వివరించారు. క్రియేటర్ ఎకానమీని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి సహకారం అందించాలని కోరారు. - మిగతా3లో

# ఆ రోజు త్వరలోనే వస్తుంది



- ఢిల్లీ ఏఐ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026'లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుందని ధీమా వ్యక్తం చేసిన సీఎం
- గూగుల్ రాకతో విశాఖ ఏఐ డేటా హబ్‌గా ఎదుగుతుందని వెల్లడి
- క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు తయారు చేసేలా ఏపీలో ఎకోసిస్టం
- ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతామని స్పష్టీకరణ

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతను ఆవిష్కరించారు. సమీప భవిష్యత్తులోనే అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా, విశాఖపట్నం 'ఏఐ డేటా హబ్'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026'లో భాగంగా శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అనే అంశంపై జరిగిన - మిగతా3లో



## చైనా, బంగ్లాలకు భారత్ చెక్

- 'చికెన్ నెక్' సమీపంలో ట్విన్ ట్యూబ్ అండర్ వాటర్ రోడ్
- రైల్ టన్నెల్– దేశంలోనే తొలిసారిగా నిర్మాణం
- భారత్ తొలి అండర్ వాటర్ రోడ్
- రైల్ టన్నెల్–36 కిలోమీటర్లలో 15.79 కిలోమీటర్లు బ్రహ్మపుత్ర నది అడుగునే
- రూ.18,662 కోట్లతో నిర్మాణానికి ప్రణాళికలు
- పచ్చజెండా ఊపిన కేంద్ర కేబినెట్

# గెలుపు కాదు.. క్రీడల్లో పాల్గొడం ముఖ్యం

ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్‌లో తలపడిన జట్లు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన హోం మంత్రి అనిత

డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా హాజరు



**అమరావతి**

మంగళగిరి 6వ బెటాలియన్‌లో శుక్రవారం రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. దాదాపు ఆరు రాష్ట్రాల నుండి 10 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఐదు రోజులు పాటు మూలపాడు గ్రౌండ్‌లో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. పోలీసులు అనునిత్యం విధులు - మిగతా3లో

# ఏఐ ఫలాలను ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరవేద్దాం



- భారత్, అమెరికా టెక్ భాగస్వామ్యం కీలకం
- సముద్ర గర్భ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం
- రూ.1.36 లక్షల కోట్లతో వైజాగ్‌లో ఫుల్ స్టాక్ ఏఐహబ్
- గూగుల్ ఫీచర్ల వినియోగం భారత్‌లోనే ఎక్కువ
- ఏఐ సమ్మిట్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కీలక ప్రకటనలు



## ఈసీకి సహాయం చేయడానికి జ్యుడిషియల్ అధికారులను నియమించాలి

- సుప్రీం కోర్టు ఆదేశం
- ఎస్ఐఆర్ ప్రక్రియలో ఈసీకి సాయం అందించేందుకు జ్యుడీషియల్ అధికాలను నియమించాలన్న సుప్రీంకోర్టు
- ఈ మేరకు కోల్‌కతా హైకోర్టుకు సూచన
- ఫిబ్రవరి 28వ తేదీ నాటికి ఓటరు జాబితా ముసాయిదాను ప్రచురించేందుకు అనుమతి

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ రంగం మూల స్తంభం

## అసెంబ్లీలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**అమరావతి**

దేశంలో విద్యుత్ సంస్కరణలకు నాంది పలికిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. అసెంబ్లీలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు విద్యుత్ సంస్కరణలతోనే హైదరాబాద్ లో ఐటీ రంగం అభివద్ధి చెందింది. 2014--19లో అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపాం. 2014--19లోనే రెన్యుబుల్ ఎనర్జీని 7 గిగావాట్లకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు ది. 2019--24 మధ్య కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేసింది. 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.30 వేల కోట్లు భారం వేశారు. రెన్యుబుల్ ఎనర్జీ పెట్టుబడిదారులను రాష్ట్రం నుంచి వైసీపీ - మిగతా3లో

## టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్

- ఏప్రిల్ 1 నుంచి కొత్త విధానం!
- ఏప్రిల్ 1 నుంచి టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపుల రద్దుకు ప్రతిపాదన
- ఇకపై ఫాస్టాగ్, యూపీఐ ద్వారా మాత్రమే టోల్ రుసుముల వసూలు
- 98 శాతానికి పైగా ఫాస్టాగ్ వినియోగంతో డిజిటల్ చెల్లింపుల వైపు మొగ్గు
- ట్రాఫిక్ జామ్‌ల తగ్గింపు, సమయం ఆదా లక్ష్యంగా కేంద్రం కీలక నిర్ణయం



# తమ్ముళ్ల ధిక్కార స్వరం



**ఏలూరు :** ఏపీలో టీడీపీకి కంచుకోట లాంటి నియోజక వర్గాలు చాలానే ఉన్నాయి. గతంలో కాంగ్రెస్, వైసీపీ గాలిలో నూ గెలిచిన సీట్లు ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాల్లో ఉండి కూడా ఒకటి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఉండి నియోకవర్గంలో టీడీపీ వరుస విజయాలు దక్కించుకోవడమే కాదు. 2004లో తప్ప..ఎప్పుడూ అక్కడ పార్టీ ఓడింది లేదు. క్షత్రియులకు బలమైన సెగ్మెంట్‌గా ఉన్న ఈ నియోజకవర్గంలో ఎప్పుడూ సైకిల్‌దే హవా. పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ పాగా వేసేందుకు వైసీపీ చేయని ప్రయత్నాలు లేవు. గత ఎన్నికల్లో అభ్యర్థిని మార్చి లాస్ట్ మూమెంట్‌లో వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణరాజుకు టీడీపీ సీటు ఇచ్చినా..ప్రజలు సైకిల్ పార్టీకే పట్టం కట్టారు.నియోజకవర్గంలో టీడీపీ నేతల ధిక్కార స్వరం చర్చనీయాంశంగా మారింది. ఏకంగా రఘురామ కృష్ణరాజు తీరుపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. ఎమ్మెల్యే కమ్..ఉప సభాపతిగా ఉన్న రఘురామ కృష్ణరాజు వైఖరిని తప్పుబడుతూ..ఒకరిద్దరు టీడీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఆయన ఒంటెత్తు పోకడలకు పోతున్నారని..రఘురామ తీరుతో పార్టీలో ఐక్యత దెబ్బతింటోందని కొందరు లీడర్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ చర్చకు దారితీశారు. రఘురామ ముందు నుంచి టీడీపీలో పనిచేసిన నేత కాకపోవడంతో ఇక్కడ తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి రాగం ఎత్తుకున్నట్లు చర్చ జరుగుతోంది. వాస్తవానికి గతంలో ఎప్పుడూ టీడీపీలో పని చేయలేదు రఘురామ కృష్ణరాజు. బిజినెస్‌మెన్‌గా వెరీ పాపులర్. ఆ తర్వాత వైసీపీలో, బీజేపీలో తిరిగి వైసీపీలో పనిచేసి 2019లో ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత కొన్నాళ్లకే వైసీపీ అధిష్టానంతో గిట్టక అసంతృప్తి రాగం వినిపిస్తూ వచ్చారు. జగన్ సర్కార్ హయాంలో ఆయన కేసులు కూడా ఫేస్ చేశారు. ఆ తర్వాత టీడీపీకి దగ్గరవుతూ వచ్చారు. ఫైనల్‌గా 2024కు ముందు రఘురామ కృష్ణరాజు టీడీపీలో చేరారు. నరసాపురం ఎంపీ టిక్కెట్ ఆశించినా కూటమి పొత్తులో అది బీజేపీకి ఇచ్చారు. దీంతో ఉండి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని..టీడీపీ రఘురామ కృష్ణరాజుకు టికెట్ ఇచ్చింది.అయితే వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణ తన అనుచరులను..గతంలో వైసీపీలో పనిచేసిన నేతలను ప్రోత్సహిస్తూ వారికే పదవులు కట్టబెడుతు న్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. వైసీపీ నుంచి వచ్చిన వారికి నామినేటెడ్ పదవులు కట్టబెడుతూ, పార్టీ కమిటీల్లోనూ ఇతర పార్టీల నేతలకు అవకాశాలు ఇస్తున్నారని..సీనియర్ నేతలను పట్టించుకోవడం లేదని..టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొత్తూరి వెంకటేశ్వరరాజు అలిగేషన్స్ చేస్తున్నారు. రఘురామను వ్యతిరేకిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తన కొడుకు రాజకీయ అరంగేట్రం కోసం రఘురామ కృష్ణరాజు ఇప్పటినుంచే తన వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని కూడా చెప్తున్నారు. దీంతో ఉండి టీడీపీలో పరిణామాలపై అధిష్టానం దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.అయితే ఏ పార్టీలో అయినా ఏ నియోజకవర్గంలో అయినా కొత్త, పాత లొల్లి కామన్. పార్టీ అన్నాక సమస్యలు..పదవుల దగ్గర పేచీ కూడా ఉండనే ఉంటుంది. సీనియర్ లీడర్ల అసంతృప్తి కూడా ఉండనే ఉంటుంది. వాటిన్నింటిని సామరస్యంగా పరిష్కరించుకుంటే నో ప్రాబ్లమ్. పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను సాల్వ్ చేసుకోవచ్చు. కానీ కొందరు నేతలు..బహిరంగ విమర్శలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇలా తెలుగు తమ్ముళ్లు ఓపెన్ స్టేట్‌మెం ట్లు ఇస్తే ప్రత్యర్థులకు అస్త్రాలు అందించినట్లు అవుతుందని అంటున్నారు. అటు ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామ కృష్ణరాజుకు సొంత నియోజకవర్గంలో లీడర్ల నుంచి అసంతృప్తి సెగ తగలడం చర్చనీయాంశంగా మారిం ది. అధికార పార్టీలో ప్రముఖ నేతగా ఉన్న ఆయనపై సొంత పార్టీ నేతలే తిరుగుబావుటా ఎగరవేయడం కలకలం రేపుతోంది. రఘురామ తీరుతో టీడీపీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలు, నాయకులు ఆగమైపోతున్నారని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలగజేసుకోవాలని కోరుతున్నారు స్థానిక నేతలు.అయితే ఉండి నియోజకవర్గంలో ఎప్పుడూ లేనట్లుగా విభేదాలు రచ్చకెక్కడం..తొలిసారి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామపై ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. అసలు ఈ పరిస్థితికి కారణమేంటి? రఘురామ ఒంటెద్దు పోకడలకు పోతున్నారా? లేక ఎన్నికలకు ముందు టీడీపీలోకి వచ్చిన రఘురామకు టీడీపీ క్యాడర్, లీడర్లతో సరైన సంబంధాలు లేవా? లేక టీడీపీ నేతలకే రఘురామ అంటే గిట్టట్లేదా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది. ఉండి నియోజకవర్గంలో పరిస్థితులపై పార్టీ హైకమాండ్ కూడా ఆరా తీసిందన్న వార్తలు కూడా ఆసక్తికరంగా మారా యి. ఇదే సమయంలో గత ప్రభుత్వంలో ఎంపీగా ఉంటూ నిత్యం అసమ్మతి రాగం వినిపించిన రఘురామ ఇప్పుడు అదే పరిస్థితిని ఫేస్ చేస్తుండటం ఇంకా ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# గూగుల్.. అడ్డంకులు లేవ్




**విజయవాడ :** విశాఖపట్నంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఒప్పందం చేసుకున్నారు. అయితే గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించిన భూసేకరణ సమస్యలు ఎదురయ్యాయి.. కొందరు రైతులు కోర్టుకు వెళ్లడంతో ఇబ్బందులు వచ్చాయి. అయితే ప్రభుత్వం రైతులకు పరిహారం పెంచడంతో భూసేకరణ వేగవంతం అయ్యింది. తాజాగా మిగిలిన ఒక్క రైతు కూడా భూసేకరణకు అంగీకారపత్రం ఇచ్చారు.విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యింది. భూసేకరణ సమస్యలన్ని కొలిక్కి వచ్చాయి.. అవాంతరాలన్నీ దాటుకుని శంకుస్థాపనకు సిద్ధమవుతున్నారు. భూసేకరణకు ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు రైతుల్ని ఒప్పించి పరిహారం కూడా జమ చేశారు. ఈ భూసేకరణ ప్రక్రియలో మిగిలిన ఒక్క రైతు కూడా భూమిని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దీంతో గూగుల్ డేటా సెంటర్‌కు అడ్డంకులు తొలగిపోయాయి.. అన్నీ కుదిరితే వచ్చే నెలలోనే శంకుస్థాపన చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించి భూసేకరణకు ఇబ్బందులు ఎదురయ్యాయి. తర్లువాడ రైతుల పేరుతో భూసేకరణపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఆ తర్వాత ఊహించని విధంగా కొందరు రైతులు తమ సంతకాలను ఫోర్జరీ చేసి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై ఆర్డీవో విచారణ కూడా జరిపారు. కొంతమంది రైతుల్ని ప్రలోభాలకు గురిచేసినట్లు తేలిందని వార్తలొచ్చాయి. తమకు భూములు ఇస్తే లక్షల్లో ఇస్తామని.. ప్లాట్ డెవలప్‌చేసి ఇస్తామని నమ్మించినట్లు గుర్తించారు. భూములు ఇచ్చేందుకు ఓకే చెబితే చాలు.. చెప్పిన దాంట్లో 50శాతం బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తామంటూ ఆఫర్లు ఇచ్చారు.ఆ వెంటనే భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రంగంలోకి దిగారు. రైతుల సమస్యలు, భూసేకరణ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత పరిహారాన్ని పెంచారు.. గతంలో రూ.17 లక్షలుగా ఉన్న పరిహారాన్ని.. రూ.40 లక్షలకు పెంచారు. అంతేకాదు 20 సెంట్ల భూమిని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాదు రికార్డుల్లో లేని శివాయ్ జమేదార్ భూములకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ రైతులకు పరిహారాన్ని ఎకరాకు రూ.10 లక్షలకు పెంచారు. ఇటు ఇంటికో ఉద్యోగం, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక షాపు ఇలా హామీలు ఇచ్చారు. 520 మంది రైతులకు బంజరు భూముల అభివృద్ధి పథకం కింద 3సెంట్ల నివాస స్థలాలు ఇస్తామని ప్రకటించారు. ప్రభుత్వం పరిహారం పెంచడంతో పాటుగా మరికొన్ని వరాలు ప్రకటించడంతో రైతులు భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు.ఈ భూసేకరణ ప్రక్రియలో ఒకే ఒక్క రైతు మిగిలారు. గణేష్ అనే రైతు మొన్నటి వరకు భూమిని ఇచ్చేందుకు నిరాకరించారు. ఆయన కూడా చివరికి భూమిని ఇచ్చేందుకు ముందుకొచ్చారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును రెండు రోజుల క్రితం కలిసి తన అసైన్డ్ భూమి రూ.1.94 ఎకరాలు ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ అధికారుల్ని కలిసి భూమిని ఇచ్చేందుకు అంగీకార పత్రాలను సమర్పించారు. దీంతో భూసేకరణకు లైన్ క్లియర్ అయ్యింది. మరోవైపు విశాఖపట్నంలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌కు అదనపు భూముల్ని ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అదనపు భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రైడెన్‌కు 480 ఎకరాలు కేటాయించేందుకు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు దానిని 601.40 ఎకరాలకు పెంచారు. రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెయ్యి మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.

## వేకెంట్ ల్యాండ్ పన్నులో 50 శాతం తగ్గింపు

**విజయవాడ :** ఏపీ ప్రభుత్వం ప్రజలకు, రియల్ ఎస్టేట్ రంగానికి ప్రోత్సహం ఇచ్చేలా వీఎల్‌టీపై ప్రభుత్వం తీపికబురు చెప్పింది. అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం తెలిపారు. నిర్మాణలకు సంబంధించి ఖాళీ స్థలాలపై విధించే పన్నులో 50శాతం రాయితీ ఇస్తారు. గతంలో నిర్మాణాలకు సంబంధించి ఖాళీ స్థలాలపై వంద శాతం పన్ను విధించేవారు. ఇకపై అనుమతులు పొందిన నాటి నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకూ 50శాతం పన్ను చెల్లిస్తే చాలు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలు, బిల్డర్లకు తీపికబురు చెప్పింది. భవన నిర్మాణ సమయంలో వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను 50%కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రవేశ పెట్టిన సవరణ బిల్లును ఆమోదించారు. ఈ నిర్ణయంతో ప్రజలు, బిల్డర్లకు ఏటా రూ.30 కోట్ల వరకు లబ్ధి చేకూరుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలకు భారం కాకూడదని.. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నష్టమైనా.. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.ఈ వీఎల్‌టీని 50శాతానికి తగ్గింపు అనుమతులు తీసుకున్న తేదీ నుంచి వర్తిస్తుంది. వీఎల్‌టీని 50శాతానికి తగ్గించాలని ప్రజలు, బిల్డర్ల నుంచి రిక్వెస్ట్‌లు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వీఎల్‌టీని 50శాతం తగ్గించాలని 2014-2019 టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదించింది.. 2019 ఫిబ్రవరి 24న 50శాతం పన్నును జీవోను కూడా విడుదల చేసింది. కానీ జీవో అమలుకు ఇబ్బందులు రావడంతో గత ప్రభుత్వం పక్కన పెట్టేసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం ఇప్పుడు చట్ట సవరణ చేసింది.. త్వరలోనే మార్గదర్శకాలను విడుదల చేయనున్నారు.ఏపీ ప్రభుత్వం వీఎల్‌టీని 50శాతానికి తగ్గించడంతో ప్రజలు, బిల్డర్లకు ప్రతి ఏటా రూ.30కోట్లు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే మున్సిపల్‌శాఖకు ప్రతి ఏటా రూ.60 కోట్లు ఆదాయం వస్తుంది అంటున్నారు. భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్న రోజు నుంచి నిర్మాణం పూర్తి చేసేలోపు వీఎల్‌టీ వసూళ్లు ఇలా ఉన్నాయి. స్థలం విలువపై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విలువ ఆధారంగా కార్పొరేషన్లలో 0.5శాతం, మున్సిపాలిటీల్లో 0.2శాతం చొప్పున వీఎల్‌టీ వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ మొత్తాన్ని 50శాతానికి తగ్గించారు. అలాగే భవన నిర్మాణానికి అనుమతి తీసుకున్న తర్వాత నిర్ణీత గడువులోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐదు అంతస్తులైతే మూడేళ్లలో, ఐదు కంటే ఎక్కువ అంతస్తులైతే ఆరేళ్లలోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ భవనాలకు మాత్రమే వీఎల్‌టీ తగ్గింపు వర్తిస్తుంది. వీఎల్‌టీ తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మెల్యేలు స్వాగతించారు. ప్రజలకు, బిల్డర్లకు ఎంతో లబ్ధి జరుగుతుందంటున్నారు. ప్రస్తుతం వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను) 100శాతం వసూలు చేస్తున్నారు.. ఇకపై 50శాతం మాత్రమే వసూలు చేస్తారు. ఈ నిర్ణయంతో ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మేలు జరుగుతుంది.

## ఆ రోజు త్వరలోనే వస్తుంది

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "త్వరలోనే అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుంది. కేవలం వినియోగించుకోవడమే కాకుండా, ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను తయారు చేసి, ఎగుమతి చేసేలా ఇక్కడ ఒక ప్రత్యేకమైన క్వాంటం ఎకో సిస్టంను రూపొందిస్తున్నాం" అని వివరించారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఒక కీలకమైన ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా 'సావరిన్ ఏఐ'ని వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ వంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, ఈ రంగాల్లో భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు సాధిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని, ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

## నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీగా ఏపీ..

-మొదటిపేజీ తరువాయి

ఇందుకు స్పందించిన శంతను నారాయణ్, విద్యార్థులు, నిపుణులకు నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేకంగా క్రియేటర్ సాఫ్ట్‌వేర్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. ఏపీలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు, పౌరసేవల డిజిటలైజేషన్ వంటి అంశాలపై కూడా ఇరువురి మధ్య ఫలప్రదమైన చర్చ జరిగింది. ప్రపంచ ఇంధన దిగ్గజం సౌదీ ఆరామ్‌కో ప్రతినిధులతో ముఖ్యమంత్రి జరిపిన చర్చల్లో ఏపీలో సౌర విద్యుత్‌తో సహా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై దృష్టి సారించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు రాష్ట్రం అత్యంత అనువైన ప్రాంతమని, ఇక్కడ కార్యకలాపాలు విస్తరించాలని ఆరామ్‌కోను ఆహ్వానించారు.

### ఏఐ, డిజైన్ రంగాల్లో భాగస్వామ్యానికి పిలుపు

ఏఐ చిప్‌ల తయారీలో అగ్రగామిగా ఉన్న ఎన్విడియా సంస్థ వైస్ ప్రెసిడెంట్ కాలిస్టా రెడ్‌మెండ్‌తో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఐఐటీ తిరుపతి, ఐఐఎస్‌ఈఆర్ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న 'ఏపీ ఫస్ట్' ప్రాజెక్టులో పాలుపంచుకోవాలని కోరారు. ఆటోడెస్క్ సీఈఓ మైక్ హేలీతో మాట్లాడుతూ.. ఏపీలో డిజైన్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ కోసం ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) అభివృద్ధి చేయాలని సూచించారు.

### పాఠశాల స్థాయి నుంచే టెక్నాలజీ విద్య

పాఠశాల విద్యార్థులకు చిన్నతనం నుంచే టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు లెగో ఎడ్యుకేషన్ సంస్థ సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లెర్నింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్‌ను కోరారు. విశాఖపట్నంలో 'లెగోల్యాండ్ కల్చరల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్' ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించారు. క్వాంటెలా ఇంక్ చైర్మన్ శ్రీధర్ గధితో సమావేశమై స్మార్ట్ గవర్నెన్స్, పౌరసేవల్లో ఏఐ సొల్యూషన్స్ వినియోగంపై చర్చించారు.

### ఏఐ స్టాళ్లను సందర్శించిన సీఎం

సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఏఐ సమ్మిట్‌లోని వివిధ స్టాళ్లను సందర్శించారు. ఎన్విడియా, టాటా, ఇంటెల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. వ్యవసాయం, వైద్యం, పరిశ్రమల్లో ఏఐ వినియోగం ద్వారా వస్తున్న ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టాటా సంస్థ ఏపీలో అమలు చేస్తున్న 'సంజీవని' (డిజిటల్ హెల్త్ రికార్డులు), డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రదర్శించింది. రోబోటిక్స్, ఏఐ ఆధారిత సేవల గురించి సీఎం ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ, నాలెడ్జ్ ఎకానమీలో అగ్రగామిగా నిలపాలన్న తన దార్శనికతను చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు.

## గెలుపు కాదు.. క్రీడల్లో పాల్గొడం ముఖ్యం

-మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తూ ఉంటారు. ప్రజా భద్రత కోసం 24 గంటలు పోలీసులు పని చేస్తారు. పోలీసులకు ఇలాంటి క్రీడలు నిర్వహించడం చాలా సంతోషం. పోలీసులకు క్రీడల నిర్వహించడం వలన, వారిలో ఐక్యత పెరుగుతుంది. అమరావతి అంటేనే ప్రజల రాజధాని. అమరావతి రాజధానిని ప్రపంచ రాజధానిగా మార్చడానికి సీఎం చంద్రబాబు ఎంతో కషి చేస్తున్నారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఈ క్రీడలు ఎంతగానో దోహదపడతాయి. క్రీడల్లో పాల్గొడం ముఖ్యం. గెలుపు ముఖ్యం కాదు అని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐజీపీ స్పోర్ట్స్ కే.వి. మోహన్ రావు, డీఐజీ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ కేకేఎన్ అనుబు రాజన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ రంగం మూల స్తంభం

-మొదటిపేజీ తరువాయి


ప్రభుత్వం తరిమి కొట్టింది. అప్పుల్లో కూరుకుపోయిన విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోంది. దేశంలో తొలిసారి 13 పైసలు ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పని చేస్తున్నాం. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రోజుకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. అన్నీ వర్గాల వినియోగదారులకు 24 గంటల నిరంతరాయ విద్యుత్ అందిస్తున్నాం. ప్రజా సంక్షేమం కోసం ఈ బడ్జెట్ లో 13 వేల కోట్లు సబ్సిడీకి కేటాయించాము. విద్యుత్ సబ్సిడీ ద్వారా 22 లక్షల మంది రైతులు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఆక్వా రైతుల సంక్షేమం కోసం కేవలం రూ. 1.50 కే యూనిట్ విద్యుత్ అందిస్తున్నాం. 20 లక్షల ఎస్సీ,ఎస్టీ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నాం. చేనేత, దోభీ, సెలూన్లకు కూటమి ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీని అందిస్తోంది. ఏప్రిల్ 1 నుంచి హ్యాండ్లూమ్ 200 యూనిట్లు, పవర్ లూమ్ కి 500 యూనిట్లు ఉచితంగా అందిస్తున్నాం. విద్యుత్ ఉత్పత్తిలో కూడా రాష్ట్రం 21,457 మెగావాట్ల ఇన్ష?స్టల్డ్ కెపాసిటీతో ముందంజలో ఉంది. ఇటీవల ఏపీజెన్కో రికార్డు స్థాయిలో 6 వేల మెగావాట్ల ఉత్పత్తితో రికార్డు సాధించింది. యూనిట్ కొనుగోలు ధరను రూ.7.71 నుంచి రూ.6.35కు తగ్గించి రూ. 340 కోట్లు ఆదా చేశాం. ఎస్సీ,ఎస్టీలకు 100 శాతం సబ్సిడీతో పీఎం సూర్యఘర్ అమలు చేస్తున్నాం అని అన్నారు.

## ఉగాది నాటికి డీఎస్సీ

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే క్షేత్ర స్థాయి నుంచి ఖాళీల వివరాలను సేకరించింది. మొత్తం 3,600 వరకు పోస్టులు ఉండొచ్చని తెలుస్తోంది. దీంతో ఈ పోస్టులకు మార్చిలో అంటే ఉగాది పండుగ సమయంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుందని ప్రభుత్వ వర్గాల సమాచారం.ప్రతీయేటా డీఎస్సీ నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ హామీ మేరకు ఈ ఏడాది కూడా డీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు మొదలు పెట్టింది. గతేడాది ఏప్రిల్ నెలలో మొత్తం 16,347 పోస్టులకు డీఎస్సీ ప్రకటించగా.. వీటిలో 15,941 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. కొన్ని పోస్టులకు రిజర్వేషన్ల అభ్యర్థులు లేకపోవడంతో నిలిచిపోయాయి.అయితే, ఈ ఏడాదికి సంబంధించిన డీఎస్సీని వచ్చే నెలలోనే ఉగాది పండుగ సందర్భంగా ప్రకటించాలని కూటమి ప్రభుత్వం భావిస్తుంది. ఈ ఏడాది డీఎస్సీకి కూడా గత ఏడాది డీఎస్సీ మాదిరిగానే సిలబస్, మార్గదర్శకాలనే అమలు చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే వెబ్‌సైట్‌లో ప్రత్యేక డీఎస్సీ సిలబస్‌ను అధికారులు అందుబాటులో ఉంచారు.ఈ ఏడాది నిర్వహించే డీఎస్సీలో భాగంగా పోస్టుల భర్తీ నిమిత్తం.. రాష్ట్ర సంక్షేమ శాఖలకు సంబంధించిన స్కూల్స్, ఆదర్శ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ల నుంచి అధికారులు సమాచారం తీసుకున్నారు. వీటిల్లో 1200 ఖాళీలు ఉంటాయని, వీటితోపాటు మున్సిపల్, పంచాయతీరాజ్, ప్రభుత్వ పాఠశాలల్లో 1,700 పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులు 700 వరకు ఉంటాయని చెబుతున్నారు. ఇవన్నీ కలిపి మొత్తం 3,600 వరకు పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్న టీచర్లకు డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం వీరికి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని నిర్ణయించింది.

## చిన్నారి జోషిత్‌కు టీడీపీ శ్రేణుల ఆశీర్వాదాలు

శ్రీరాంనగర్ కాలనీలో ఘనంగా అన్నప్రాసన వేడుక



**ఎటపాక, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):** ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో శుక్రవారం ఆనంద వాతావరణం నెలకొంది. కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త భూటారి కార్తిక్ – సింధు దంపతుల కుమారుడు జోషిత్ అన్నప్రాసన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం జరిపించారు. ఈ వేడుకకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారి జోషిత్‌ను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, పురుషోత్తపట్నం తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చేకూరు సత్యనారాయణ, యువ నాయకుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పురుషోత్తపట్నం, శ్రీరాంనగర్ కాలనీలకు చెందిన పలువురు పార్టీ శ్రేణులు చిన్నారి జోషిత్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ అదనపు డీజీపీ మరియు హైదరాబాద్ సిటీ కమిషనర్ సజ్జనార్ ఐపీఎస్ గారిని ఘనంగా సత్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా





**రాయచోటి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** తెలంగాణ అదనపు డీజీపీ మరియు హైదరాబాద్ సిటీ కమిషనర్ శ్రీ సజ్జనార్ ఐపీఎస్ గారు సతీ సమేతంగా రాయచోటి నందుగల ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరభద్ర స్వామి దేవాలయానికి విచ్చేసిన సందర్భముగా గౌరవ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి తమ్ముడు శ్రీ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారితో కలిసి సజ్జనార్ సార్ గారిని శాలువా కప్పి ఘనంగా సత్కరించిన గాజుల ఖాదర్బాషాఈ కార్యక్రమంలో వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మనోజ్ ఆలయ ఈవో వెంకటరమణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి సాంబశివరెడ్డి మంత్రిగారి పిఎ రెడ్డి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్రసమితి న్యాయం కోసం



**కోవెలకుంట్ల (బనగానపల్లె ) ప్రజా జ్యోతి పిబ్రవరి =20 :** బనగానపల్లె నియోజకవర్గం సీ పి ఐ నాయకుల అధ్వర్యంలో శుక్రవారం నాడు బనగానపల్లె పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సామాజిక న్యాయం కోరుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టడం జరిగిందిసామాజిక,ఆర్ధిక,రాజకీయ అసమానతలు అంతం చేయాలని. కుల,మత,లింగ వివక్షతల నిర్మూలనకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలనికార్పోరేట్ల సంపదపై పన్నులు విధించాలి.ఆ సంపదను ప్రజలకు పునః పంపిణి చేయాలని.జన గణనలో కుల గణన చేపట్టాలి.వాటి ఆధారంగా సామాజిక న్యాయం అందించాలని.దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించాలనిలౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనిప్రభుత్వరంగ సంస్థలను,దేశ సహజ సంపద వనరులను కార్పోరేట్ లకు ధారాదత్తం చేయడం మానుకోవాలని.దేశ సంపదను పరిరక్షించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎరి స్వామి ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దమనయ్య మాల మహానాడు సంఘం నాయకులు నాగరాజు సిపిఐ మండల సమితి సభ్యులు మతేష్ ఖాదర్ సుబ్రహ్మణ్యం రవి హోటల్ రాముడు కార్యకర్తలు పాల్గొన్నారు




## ఉత్సాహంగా సాగిన సుమతి శతక పద్యాలు వ్రాత పోటీలు అందమైన చేతి వ్రాత వ్రాయడం పై విద్యార్ధులకు శిక్షణ.






**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఫిబ్రవరి 21.** పాలకొల్లులోని రసధుని సాహితీ సంస్థ స్థానిక ఎమ్ ఎమ్ కె ఎన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పట్టణ పాఠశాలల పరిధిలోని విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన సుమతి శతక పద్యాలు వ్రాత పోటీలు అందమైన చేతి వ్రాత రాయడం ఎలా అనే అంశంపై శిక్షణ తరగతులు ఎంతో ఆసక్తిగా,ఉత్సాహభరితంగా జరిగాయి 80 మంది విద్యార్థులు సుమతి శతక పద్యాల వ్రాత పోటీలలో పాల్గొనగా అక్షర దోషము లేకుండా అందమైన చేతి వ్రాతతో పద్యాలు రాసిన 16 మందికి బహుమతులు, మరి కొందరికి ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలను నిర్వాహకులు అందజేశారు. అనంతరం మచిలీపట్నం కు చెందిన ఉపాధ్యాయులు అత్తినేడి పోతురాజు విద్యార్థులకు అందమైన చేతి వ్రాత వ్రాయడం ఎలా అన్న అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉపాధ్యాయుడు, శిక్షకుడు అప్పినేడి పోతురాజు మాట్లాడుతూ అన్ని భాషలలోనూ తెలుగు భాష అత్యంత సుందరమైన బాషగా పేరుపొందిందన్నారు. మంచి చేతి వ్రాత విద్యార్థులకు ఆత్మ విశ్వాసం కలుగ చేస్తుందని, పరీక్షలలో అందమైన చేతి వ్రాతకు అదనపు మార్కులు వస్తాయని విద్యార్థుల చేతి వ్రాత అందము గా వ్రాయటం వలన జ్ఞాపక శక్తీ పెరుగుతుందని ఆయన తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన రసదుని అధ్యక్షులు కొట్టి భాస్కర రావు మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి దోహదపడే సాహితీ కార్యక్రమాలను రసధుని గత 30 ఏళ్లుగా నిర్వహిస్తున్నదని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవివి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం లో చదువుతున్న విద్యార్థులు తెలుగు భాషను వ్రాయటం చదవటం లో వెనుకబడుతున్నారన్నారు. ఉన్నత చదువులకు ఉన్నత ఉద్యోగాలకు ఇంగ్లీష్ హిందీ బాషలు ఉండాలని, అయితే మాతృభాష తెలుగు భాషను పూర్తిగా నేర్చుకోవలసిన అవసరం ఉందని అన్నారు రసదుని కార్యదర్శి యర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ తెలుగు భాష ఔనత్యాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రసదుని కార్యవర్గ సభ్యులు పెద్దిబొట్ల లక్ష్మీనారాయణ కోలాటి పెద్దిరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు విద్యార్థులకు బహుమతులు అందజేసిన దాత వాడపల్లి మణికంఠ శ్రీనివాస్ ను ఈ కార్యక్రమంలో రసదుని సభ్యులు సత్కరించారు.

## జమ్మలబండలో శ్రీ కొల్లపురదమ్మ--దుర్గాదేవి జాతర

ఫిబ్రవరి 23--25 వైభవంగా ఉత్సవాలు

24, 25 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమాలకు ఆహ్వానం

మాల మహానాడు సంఘం సభ్యుల పిలుపు




**గుడిబండ, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 20: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** గుడిబండ మండలంలోని జమ్మలబండ గ్రామ పంచాయతీ పరిధిలో ఐదు సంవత్సరాలకొకసారి సంప్రదాయబద్ధంగా నిర్వహించే శ్రీ కొల్లపురదమ్మ -- శ్రీ దుర్గాదేవి జాతర ఈసారి 2026 ఫిబ్రవరి 23 సోమవారం నుండి 25 బుధవారం వరకు వైభవంగా జరగనుంది.జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం ప్రత్యేక అలంకరణలతో కళకళలాడ౯నుంది.దీపాలంకరణలు, సాంప్రదాయ కళాప్రదర్శనలు, హరినామసంకీర్తనలు, భజన బృందాలు, హోమా లు, పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక వాతా వరణంలో ముం చెత్తనున్నాయి. భక్తుల సౌక ర్యార్థం తాగునీరు, విద్యుత్, వైద్యశిబిరం, విశ్రాంతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాల మహానాడు గుడిబండ మండల ప్రధాన కార్యదర్శి టి. గోవిందరాజు మాట్లాడుతూ, "ఈ జాతర మన సమాజానికి ఆధ్యాత్మిక శక్తిని, ఐక్యతను, ఆనందాన్ని కలిగిస్తుంది. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా విచ్చేసి దేవీ అనుగ్రహాన్ని పొందాలని కోరుతున్నాను. ముఖ్యంగా 24, 25 తేదీలలో ఉదయం 10 గంటలకు జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు తప్పక హాజరుకావాలి" అని అన్నారు.మడకశిర నియోజకవర్గ మాల మహానాడు సంఘం సభ్యులు అందరూ తప్పకుండా పాల్గొనాలని కోరుతూ, స్థానిక కళాకారులు, వేదపండితులు, భక్తులు కలిసి దేవీ మహిమను గానం చేయనున్నారని ఆయన తెలిపారు. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకలో ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు కూడా ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

## అంగరంగ వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం



**హోళగుంద, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని గజ్జెహళ్లి గ్రామంలో దాతలు గజ్జహళ్లి హనుమంత రెడ్డి, భక్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి శిలా ఆలయం లో శుక్రవారం గజ్జిహళ్లి తిమ్మారెడ్డి, గజ్జెహళ్లి శ్రీనివాస్ రెడ్డి, గజ్జెహళ్లి హనుమంత రెడ్డిల ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్ర౯మం, ఆలయ నూతన గోపురానికి నూతన కళాశా ప్రతిష్టాపన, ఆలయ ఆవరణంలో నూతన శిలాస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. వేద పండితుడు జెకె నరసింహ చార్, పురోహితుల చే ఉదయం 9 గంటలకు ధర్నా దృష్టి, దేవతలకు కుంబాభిషేకం ఆంజనేయ స్వామి పునః విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు తోపాటు నూతన గోపురానికి 10 గంటలకు నూతన కలశం తో పాటు ఆలయ ఆవరణంలో దురస్తంభాన్ని భక్తుల జయ జయ జనుల మధ్య ఘనంగా ప్రతిష్టాపించారు.ఉదయం 11:21 నిమిషాలకు కూష్మాండ బలి పూజలు జరిగాయి. మహా నైవేద్యం మహా మంగళం హారతి కార్యక్రమాలు జరి గాయి. భక్తులకు వేద పండితుడు జేకే నరసింహ ఆచార్ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.ఆంజనేయ స్వామి నూతన విగ్రహ పునః ప్రతిష్టాపనతో పాటు నూతన కలస, నూతన ధ్వజస్తంభ కార్యక్రమం బీరప్ప డోలు, హరే శ్రీనివాస భజన సంఘంచే రామకీర్తనలు, శ్రీరామ భజనలు, కోలాటాల తో వైభవంగా జరిగింది.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులతో ఆంజనేయ స్వామి ఆలయం కిటకిటలాడింది.భారీ క్రేన్ సహాయంతో ధ్వజస్తంభాన్ని బహుచక్కగా ప్రతిష్టాపించారు. జై జై శ్రీరామ్, రామ్ రామ్ సత్య హై, గోవిందా గోవిందా నామస్మరణం భక్తుల నినాదాలతో మార్మోగింది. ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన, నూతన కలస ప్రతిష్టాపన, నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన గ్రామంలో కన్నుల పండుపండుగగా జరిగింది. స్వామివారి ఆలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరించారు. భక్తులు స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గజ్జహళ్లి తిమ్మారెడ్డి, గజ్జెహళ్లి శ్రీనివాసరెడ్డి, గజ్జహళ్లి హనుమంత్ రెడ్డి,గజ్జహళ్లి రామ్మోహన్ రెడ్డి, గజ్జిహళ్లి శివ ప్రకాష్ రెడ్డి,గజ్జహళ్లి రాఘవేంద్ర రెడ్డి, గజ్జెహళ్లి సాయి కిరణ్ కుమార్ రెడ్డి, భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వర స్వామి దేవాలయం -యాగంటి



**కోవెలకుంట్ల (బనగానపల్లె )ప్రజా జ్యోతి పిబ్రవరి =20 (యస్ భాస్కర్ రిపోర్టర్ )**
సృష్టి అంతమయ్యే సమయానికి యాగంటి బసవన్న రంకేలేస్తడు అని వీర బ్రహ్మం గారు తన కాలజ్ఞానం లో వివరించారు . బనగానపల్లె కి 12 కి మీ దూరం దట్టమైన గుహల మధ్య ఎంతో రమణీయంగా వెలసిన క్షేత్రం యాగంటి ఉమా మహేశ్వర స్వామి దేవాలయం. ఎంతో అందంగా ఉండే ఈ దేవాలయం లో అందమైన కోనేరు ..కొనెరులొ నంది పైనుండి జాలువారే నిటి ప్రవాహం కళ్ళను మహిమరిపించేల చేస్తాయి. ఇద్దరు బక్తుల కోరిక పైన స్వామి వారు ఇక్కడ వెలసారని చెబుతారు .

ఆలయ నికి సమీపం లో వెంకటేశ్వర స్వామి దేవాలయం ఒక గుహలో ఉంది అగస్త్యమహర్షి స్వామి వారు తపస్సు చేసిన గుహ ఒకటి ఉంది వీరబ్బ్రహ్మేంద్ర స్వామి వారు కాలజ్ఞానం రాసిన గుహ ఇంకోటి ఉంది . ఉమా మహేశ్వర ఆలయా మండపం ల ఉన్న నందీశ్వర స్వామి ఉంటారు . ఉమా మహేశ్వరుడు ఆర్ధనారిశ్వర రూపం లో స్వయం భు లింగం గ ఇక్కడ వెంచేసి ఉన్నాడు .

ఓం నమశివాయ :

దగ్గరలో చూడదగ్గ ప్రదేశాలు :-

బేలుం గుహలు :

బెలూం గుహలు కర్నూలు జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. భారత ఉపఖండంలో మేఘాలయ గుహల తరువాత ఇవే రెండవ అతిపెద్ద గుహలుగా భావిస్తున్నారు. అత్యంత సహజంగా అతి పురాతన కాలంలో ఏర్పడిన గుహలు ఇవి. దేశ, విదేశీ, స్థానిక పర్యాటక ప్రదేశంగా అలరారే ప్రత్యేకతలు ఎన్నో బెలూం గుహల సొంతం. పొడవైన సొరంగమార్గాలు, జాలువారే శిలాస్పటికాలు, రకరకాల శిలాకృతులు, అడుగడుగునా అబ్బురపరిచే అద్భుతాలు బెలూం గుహల ప్రత్యేకత

వీర బ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానం రాసిన గుహలు

# రబీకి యూరియా సమృద్ధిగా నిల్వలు

**జిల్లాలో 7,443 మెట్రిక్ టన్నులు అందుబాటులో**

**-- రైతులకు భరోసా ఇచ్చిన కలెక్టర్**



**బాపట్ల ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లాలో రబీ సీజన్ సాగు అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 7,443 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందని, రాబోయే 21 రోజుల అవసరాలకు ఈ నిల్వలు సరిపోతాయని స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా వివిధ నిల్వ కేంద్రాల్లో యూరియా పంపిణీకి సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. అందులో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1,345 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాలలో 705 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల్లో 136 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల వద్ద 2,300 మెట్రిక్ టన్నులు, మార్క్‌ఫెడ్ గోదాముల్లో 2,947 మెట్రిక్ టన్నులు, టోకు వ్యాపారుల వద్ద 184 మెట్రిక్ టన్నులు, కంపెనీ గోదాముల్లో 129 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు.రైతులు అవసరానికి అనుగుణంగా సమీప ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల ద్వారా యూరియా కొనుగోలు చేసుకోవాలని సూచించారు. 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50గా నిర్ణయించబడినట్లు తెలిపారు. నిర్ణీత ధరకు మించి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రబీ సీజన్ సాగు నిరాటంకంగా కొనసాగేందుకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని, రైతులు ఎలాంటి అపోహలు లేకుండా ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# విద్యార్థులు -- మహిళల భద్రతే లక్ష్యం..

**శక్తి టీం ప్రత్యేక దృష్టి**

**మరుపులోళ్లపాలెం జెడ్పీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం -- శక్తి యాప్, గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై వివరణ**

**మాదకద్రవ్యాలు, సైబర్ మోసాలపై విద్యార్థులకు చైతన్యం -- అప్రమత్తంగా ఉండాలని సూచనలు**

**పాఠశాలలలో భద్రతా చర్యల బలోపేతం -- శక్తి టీం నిరంతర పర్యవేక్షణ**

**జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అవగాహన డ్రైవ్**



**బాపట్ల ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల భద్రత, భవిష్యత్తు రక్షణ లక్ష్యంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఆదేశాల మేరకు శక్తి హెడ్ క్వార్టర్స్ టీం ఆధ్వర్యంలో, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ, ఉమేష్, సూచనలతో మరుపులోళ్లపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, అత్యవసర సమయంలో సహాయం పొందే విధానం, మాదకద్రవ్యాల ప్రమాదాలు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ పై స్పష్టమైన అవగాహన కల్పించారు. చిన్నారులపై జరిగే అనుచిత ప్రవర్తనలను గుర్తించే విధానం, ఎవరికి ఎలా తెలియజేయాలి, తల్లిదండ్రులు -- ఉపాధ్యాయులతో ఎలా పంచుకోవాలి వంటి అంశాలను సులభమైన ఉదాహరణలతో వివరించారు. అలాగే సెల్‌ఫోన్ వాడకం పై జాగ్రత్తలు, సోషల్ మీడియా మోసాలు, సైబర్ నేరాల నుంచి రక్షణకు పాటించాల్సిన మార్గాలను వివరించి విద్యార్థుల్లో చైతన్యం నింపారు. మాదకద్రవ్యాల బారిన పడితే ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం ఎలా దెబ్బతింటుందో స్పష్టంగా తెలియజేశారు.పోలీస్ అధికారులు మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత విషయంలో రాజీ ఉండదని, ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులను సం ప్రదించాలని సూచించారు. భయం కాదు -- అవగాహనే రక్షణ అనే సందేశాన్ని ప్రధానంగా ఉంచి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శక్తి బృందం సభ్యులు, వేణు, ముని బాబు, జానకి, స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆసక్తిగా ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థుల భద్రతకు బాపట్ల పోలీస్ శాఖ అంకితభావంతో పనిచేస్తోంది.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి

**-టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ,ఆలూరు తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి,వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**-వైభవంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన**

**-హాజరైన ప్రముఖులు**



**హోళగుంద, ఫిబ్రవరి 20,ప్రజా జ్యోతి న్యూస్ –** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ,ఆలూరు తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ స్పష్టం చేశారు.మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో శుక్రవారం వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన,శ్రీ శక్తి సవారమ్మ,లక్ష్మమ్మ దేవి మహాద్వార ఆవిష్కరణ కార్యక్రమం వేద పండితుల మంత్రోచనాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ,రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ,ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి,డీఎస్పీ వెంకట్రామయ్య హాజరయ్యారు.ముందుగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదికావ్యం రామాయణం రచించి ప్రపంచానికి అందించిన మహిమాన్వితుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. వాల్మీకి రచించిన రామాయణాన్ని నేటి ప్రపంచం ఆదర్శంగా తీసుకుంటుందని అన్నారు.అదేవిధంగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిపి పార్టీ కి బిసిలే వెన్నెముక అని, బిసిలకు రాజ్యాధికారం అందించిన ఘనత టీడీపీ పార్టీకే దక్కుతుంది అన్నారు.వాల్మీకులు తమ పిల్లలను ఉన్నత విద్య చదివించి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ తిప్పయ్య, ప్రధాన కార్యదర్శి గోవిందు గౌడ్,నాయకులు విష్ణురెడ్డి,తోక వెంకటేష్, మురళి,బాగోడి రాము,వీరన గౌడ్,దిడ్డి నాగప్ప,దిడ్డి వెంకటేష్,,సవారప్ప,వెంకటేష్,మైనారిటీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్,తిక్క స్వామి, రారావి సిద్దు,ఎం ఆర్ ఎఫ్ టైర్స్ ఈశ్వర్, హెబ్బటం మాజీ సర్పంచ్ కురుమయ్య,తదితర నాయకులు,వాల్మీకి సంఘాల నాయకులు,వాల్మీకి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విస్తరణ సేవలను మరింత విస్తృతం చేయాలి

**-- డా. జి. శివ నారాయణ**



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 20 :** చింతకొమ్మ దిన్నె ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు నందు శుక్రవారం శాస్త్రీయ సలహా సంఘ సమావేశంతో పాటు ఏరువాక కేంద్రం జిల్లా స్థాయి సమన్వయ సంఘ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జి. శివ నారాయణ, విస్తరణ సంచాలకులు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం -- గుంటూరు మాట్లాడుతూ, 2025--26 సంవత్సరానికి గాను కృషి విజ్ఞాన కేంద్రం మరియు ఏరువాక కేంద్రం ద్వారా చేపట్టిన సేద్య, సస్యరక్షణ, ఉద్యాన, పశువిజ్ఞానం, సామాజిక విజ్ఞాన విభాగాల పరిశోధన, సాంకేతికత, విస్తరణ కార్యక్రమాలు మరియు రాబోయే సంవత్సరానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చ జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు, రైతులు తమ జిల్లాకు అవసరమైన పరిశోధనలు, విస్తరణ కార్యాచరణలపై విలువైన సలహాలు, సూచనలు అందించాలని కోరారు. శాస్త్రవేత్తల పనితీరును మెరుగుపరచేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.పరిశోధన ఫలితాలను రైతులకు చేరవేయాల్సిన బాధ్యత కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాలదేనని తెలిపారు. రైతు సేవా కేంద్రం స్థాయిలోనే పంట పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడి, అధిక ఆదాయం ఇచ్చే పంటలను ప్రవేశపెట్టే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా రైతుల ఆదాయం పెంచడం, ఖర్చులు తగ్గించడం, దిగుబడులు పెంచడం లక్ష్యంగా విస్తరణ కేంద్రాలు పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలోనే విత్తనోత్పత్తి, పచ్చి రొట్టె ఎరువులు, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు తయారు చేసుకోవడం ద్వారా ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని తెలిపారు.అనంతరం డాక్టర్ వి. సుమతి, పరిశోధనా సంచాలకులు, తిరుపతి మాట్లాడుతూ జిల్లాలో వేరుశనగతో పాటు ఇతర పంటల విస్తీర్ణం తగ్గుతూ, పంటల వైవిధ్యకరణ పెరుగుతున్న నేపథ్యంలో దానికి అనుగుణంగా విస్తరణ ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పంట కోత అనంతర యాజమాన్యం, యాంత్రీకరణ, కూలీల కొరత, మార్కెటింగ్, విలువ జోడింపు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు.ఈ సమావేశంలో కేవీకే సమన్వయకర్త, ఏరువాక కేంద్రం ప్రతినిధులు, కేవీకే శాస్త్రవేత్తలు డా. వి. శిల్ప కళ, డా. కె. సాయి మహేశ్వరి, డా. టి. మహేశ్ బాబు, డా. యస్. మానస, డా. ఐ. సురేశ్ కుమార్ రెడ్డి తదితరులు గత సంవత్సరం నిర్వహించిన పరిశోధన, విస్తరణ పురోగతిని వివరించి, రాబోయే సంవత్సరం చేపట్టబోయే కార్యాచరణ ప్రణాళికలను వివరించారు.అలాగే జిల్లాకు చెందిన వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేవీకే, ఏరువాక కేంద్రాల కార్యాచరణ ప్రణాళికలను మరింత పటిష్టంగా రూపొందించేందుకు విలువైన సలహాలు, సూచనలు అందించారు.

# దోమలు వల్ల మలేరియా టైఫాయిడ్ , డెంగ్యూ రావడం ఖాయం

**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి ( పిబ్రవరి = 20 )(యస్ భాస్కర్ రిపోర్టర్ ) :** దోమలతో యుద్ధం చేస్తున్న ప్రజలు పట్టించుకోని అధికారులు కోవెలకుంట్ల పట్టణంలో చీకటి ఐతే చాలు గుంపులు గుంపులుగా దోమలు వస్తున్నాయి. దీంతో మలేరియా , డెంగ్యూ వంటి జ్వరాలు వస్తున్నాయి. దీంతో కోవెలకుంట్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని మురుగు కాలువలలో పబ్లిక్ ఏరియా లలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని ప్రజలు అంటున్నారు. గతంలో సాయంకాలం ఐదు నుంచి 8 వరకు ఫాఘింగ్ చేసేవారు. అటువంటిడి ఈ మధ్యకాలంలో అది చేయడం లేదు కోవెలకుంట్ల పట్టణం లో ఈవో ఉన్నాడా లేరా అని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందిస్తారని గ్రామప్రజలు కోరుతున్నారు

# సామాజిక న్యాయం ద్వారానే దేశ ప్రగతి

**న్యాయ సేవాధికార సంస్థ**




**కనిగిరి ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి :** సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని కనిగిరి పట్టణంలోని పి వి ఆర్ మున్సిపాలిటీ పార్క్ నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి. రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సామజిక న్యాయం పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సామాజిక న్యాయంతోనే దేశ ప్రగతి సాధ్యమని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు మరియు అవకాశాలను ప్రతి పౌరుడు అనుభవించేలా చేయడమే సామాజిక న్యాయ దినోత్సవం ప్రధాన లక్ష్యమని అన్నారు.సామాజిక న్యాయం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని సమాజంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే అది సాధ్యమవుతుందని అన్నారు.న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ సామాజిక న్యాయం అంటే కుల, మత, లింగ, ఆర్థిక, ప్రాంతీయ బేధాలు లేకుండా సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన హక్కులు, అవకాశాలు మరియు గౌరవం కల్పించడమేనని హక్కుల పై అవగాహన కలిగించారు.అలాగే సామాజిక న్యాయం కోసం న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు నెల్లిపాకలో భారీ చైతన్య ర్యాలీ

**నెల్లిపాక ప్రధాన కూడలి వద్ద మానవహారం**

**చిన్నారుల భవిష్యత్తు కోసం సమిష్టి సంకల్పం**



**ఎటపాక, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఎటపాక మండలంలోని నెల్లిపాకలో శుక్రవారం భారీ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సిడిపిఓ పి. అరుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి నెల్లిపాక ప్రధాన కూడలి వరకు విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు భారీ ర్యాలీగా సాగి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి "బాల్య వివాహాలకు బంద్ -- బాల్యానికి బలం" అంటూ చైతన్య సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎంపీపీ కామేశ్వరి, తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ ఎం. కన్నపరాజు మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా వారి విద్య, భవిష్యత్తు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరంగా బాల్య వివాహాలు నేరమని, వాటిని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ప్రత్యేకతగా పెళ్లిళ్లకు సేవలందించే టెంట్ హౌస్ యజమానులు, ఫోటోగ్రాఫర్లు, కేటరింగ్ నిర్వాహకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బాల్య వివాహాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించబోమని, అటువంటి కార్యక్రమాలకు తమ సేవలను అందించబోమని బహిరంగంగా తీర్మానం చేయడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎస్సై జి. అప్పలరాజు, ఎంఈఓ ఎస్. రాజులు, నెల్లిపాక వైద్యాధికారి బి. దుర్గ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రయ్య , ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన

**హాజరైన గుమ్మనూరు. నారాయణ**



**హోళగుంద, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో శుక్రవారం వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన,శ్రీ శక్తి సవరమ్మ,లక్ష్మమ్మ దేవి మహా ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు గుమ్మనూరు నారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇలాంటి మహోత్తర కార్యక్రమానికి ఆహ్వానించడం గర్వకారణమని అన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం నేటి సమాజంలో ప్రపంచం ఆదర్శంగా తీసుకుంటుందని అన్నారు. వాల్మీకి మహర్షి రామాయణం స్ఫూర్తిదాయకంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు.హెబ్బటం గ్రామస్తులు,వాల్మీకి కుల బాంధవులు గుమ్మనూరు నారాయణను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి కుల బాంధవులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిక్షణాతరగతులు!..సి.పి.ఎం,పార్టీ!..




**వి.ఆర్.పురం,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి)**పోలవరంజిల్లా వి.ఆర్.పురం, మండలంలోని ములకనపల్లి పంచాయతీలోని శుక్రవారం కుంజవారిగూడెం గ్రామంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) సి.పి.ఎం,జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, ఆధ్వర్యంలో, ఒకరోజుశిక్షణ తరగతులు అత్యంతఉత్సాహంగా జరిగాయి.పార్టీ కార్యకర్తలకు, నాయకులకురాజకీయ అవగాహన,సామాజిక అంశాలపై పట్టుపెంచేలనే లక్ష్యంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించామని సూచించారు.ఈశిక్షణ తరగతులను ఉద్దేశించి ఉదయం1 సెక్షన్ ఏలూరు జిల్లా రాష్ట్ర కార్యదర్శి ఏ రవి,మధ్యాహ్నం 2 సెక్షన్ సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు,మాట్లాడుతూ,ప్రస్తుత సమాజంలో నెలకొన్న సమస్యలు, పేదలహక్కులు,గిరిజనప్రాంతాల్లో ఎదురవుతున్న సవాళ్లపై సుదీర్ఘంగాచర్చించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలను క్షేత్రస్థాయిలోకి ఎలా తీసుకెళ్లాలో వివరించారు.?ప్రజాసమస్యలపై పోరాటం, స్థానికంగాఉన్న భూసమస్యలు,ఉపాధిహామీ పథకం అమలు,మౌలిక సదుపాయాల కల్పనపై కార్యకర్తలకు దిశానిర్దేశంచేశారు.

**భవిష్యత్ కార్యాచరణ:** రాబోయేరోజుల్లో ప్రజాగొంతుకగా నిలిచి,ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతంచేయాలని నిర్ణయించారు.?ఈకార్యక్రమంలో మండలస్థాయి సి.పి.ఎం,పార్టీ నాయకులు,కుంజవారిగూడెం గ్రామశాఖ సభ్యులు పెద్దసంఖ్యలో పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు. ఒకరోజు పాటు జరిగిన ఈ తరగతులు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని స్థానిక నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఈ తరగతిలో పాల్గొన్నవారు. ముల్కనపల్లి,జూన్లో 7శాఖలు పరిధిలోనుండి 60 మంది పార్టీ సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,మండల కార్యదర్శివర్గసభ్యులు పంకు సత్తిబాబు,మండల నాయకులు పోడియం శ్రీరామ్మూర్తి,కమ్మ చిచ్చు సత్యనారాయణ,(సత్తిబాబు) గుండెపోడి లక్ష్మణరావు,జల్లి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## బి.సి.నిరుపేద కుటుంబానికి!..ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా!..సహాకారం!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి)**మా ప్రభుత్వం మంచి ప్రభుత్వం,నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జాతీయతెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, సహాయనిధి ద్వారా రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు రాష్ట్రఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్,మిరియాల శిరీషాదేవి, ఆదేశాలకు.వి.ఆర్.పురం. కాపురస్తుడు.ముత్యాల శివకుమార్ కి అక్షరాలు43,727/-ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గ కూటమినాయకులకు ప్రత్యేకధన్యవాదాలు తెలియజేస్తూ!ఇది మాప్రభుత్వం మంచిప్రభుత్వమని కొనియాడారు.కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు బొర్రానరేష్ కుమార్,జనసేన మండల ములకాల సాయికృష్ణ,బి.జె.పి మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు,మాజీ జెడ్పి.టి.సి ముత్యాల రామారావు, నియోజకవర్గం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అల్లాడి అచ్చిరాజు,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గొలి సత్తిబాబు,బి.సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ,(సిద్దు) రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్,కూటమి నాయకులు రాములు, బింగి విష్ణు మూర్తి, బాగుల అంజన్ రావు, కడుపు రమేష్,రవి,రామకృష్ణ, సాయిరాం,తదితరులు కార్యకర్తలు సమక్షంలో అందించడం జరిగింది.

## వైభవంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

### హాజరైన ఎమ్మెల్యే తనయుడు బుసిన చంద్రశేఖర్



**హోళగుంద, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి న్యూస్:-** మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో శుక్రవారం వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన,శ్రీ శక్తి సవారమ్మ,లక్ష్మమ్మ దేవి మహా ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తనయుడు,వైసిపి యువజన విభాగం నాయకులు చంద్రశేఖర్హాజరయ్యారు.ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామాయణం రచించిన వాల్మీకి మహర్షి గొప్పతనం గురించి వివరించారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం నేటి సమాజంలో ప్రపంచం ఆదర్శంగా తీసుకుంటుందని అన్నారు.వాల్మీకి మహర్షి రామాయణం స్ఫూర్తిదాయకంగా ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలని అన్నారు. ఈ సందర్భంగా హెబ్బటం గ్రామస్తులు,వాల్మీకి కుల బాంధవులు బూసినే చంద్రశేఖర్ కు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి కుల బాంధవులు, వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు గిరి, కో కన్వీనర్ కన్నయ్య, సోషల్ మీడియా వింగ్ అధ్యక్షుడు కొండ అమరేష్, యువ నాయకులు మౌనేష్,శ్రీరంగ,గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొలిమిగుండ్ల అవుకు పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ IPS గారు శుక్రవారం అకస్మిక తనిఖీ





**కోవెలకుంట్ల (కొలిమిగుండ్ల. అవుకు )ప్రజా జ్యోతి పిబ్రవరి =20 (యస్ .భాస్కర్ రిపోర్టర్ ) :** నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల , అవుకు పోలీసు స్టేషన్ లను నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ భూా గారు నేడు ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు మరియు స్టేషన్ లోని రిషప్షన్ రూమ్, స్టోర్ రూమ్ ,లాకప్ గదులు,రికార్డు రూమ్ మొదలగునవి పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాకోవాలని ఆదేశించారు. పలు రికార్డులు ,పెండింగ్ కేసుల వివరాలు వాటి దర్యాప్తు మరియు పురోగతిపై ఆరాతీశారు.

స్టేషన్ లో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికతో విని చట్టపరిదిలో వాటిని పరిష్కరించాలి. అత్యవసర సంఘటనలపై త్వరితగతిన స్పందించి బాదితులకు న్యాయం చేసి ప్రజలలో పోలీసు ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తించాలి. పోలీసు స్టేషన్ పరిదిలోని గ్రామాలలో ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకొనుట మరియు ఎలాంటి అల్లర్లు,గొడవలు జరుగకుండా గ్రామ సభలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్ నేరాలు మహిళల భద్రతపై అవగాహన కల్పించాలి.ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు.నేర నియంత్రణలో జ.జ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు వివరించాలి. శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న ఇంటర్ బోర్డు పరీక్షలు మరియు పదవ తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి,క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ నందు 112 టోల్ ఫ్రీ నంబర్ కు ఉపయోగించే ట్యాబ్ లు,వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి, బీట్ డ్యూటీలలో పోలీసులు తప్పనిసరిగా ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది. సిబ్బందితో సమావేశమై వారు నిర్వహించే విధులు, వారికి నియమించబడిన గ్రామాల వివరాలు, అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

జిల్లా పోలీస్ కార్యాలయం, నంద్యాల.

## పిఠాపురం ఆదిత్య విద్యాలయంలో 12వ వార్షికోత్సవం




**కాకినాడ జిల్లా: ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** పిఠాపురం రాజువారి కోట ఆవరణంలో గల ఆదిత్య విద్యాలయంలో 12వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిత్య విద్య సంస్థల ఫౌండర్ నల్లమిల్లి శేషారెడ్డి మరియు రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ బీ.వీ మురళీకృష్ణ డాక్టర్ జోగు వీర బాలాజీ కొంతమంది ప్రముఖులు విచ్చేసారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ భవిష్యత్తుకు ఉన్నత బాట ఏర్పడాలంటే బాల్యం నుంచే సరైన నడవడిక ఏకాగ్రత క్రమశిక్షణ వంటివి చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని దాన్నిబట్టి మన జీవితం ఆధారపడి ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూ డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులలో ఉన్నత స్థానాలకు ఎలా చేరాలో సూచించారు.విద్యారంగంలో ఆదిత్య విద్య సంస్థలు మొదటి స్థానంలో ఉందని, ఆదిత్య విద్యాలయాల్లో చదివిన అనేకమంది విద్యార్థులు ఇప్పుడు ఉన్నతంగా స్థిరపడ్డారని తెలిపారు.ఆదిత్య విద్య సంస్థ చదువుల తల్లి సరస్వతి దేవికి నిలయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ ఎన్.శేషారెడ్డి, ఆదిత్య స్కూల్ ప్రిన్సిపల్ విజయ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ ఐ దిలీప్ కుమార్ గురజాల



**హొళగుంద ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:**-చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ దిలీప్ కుమార్ గురజాల అన్నారు.శుక్రవారం మండలంలోని హెబ్బటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మహిళలు,బాలికలపై ప్రభుత్వం తీసుకువచ్చిన దిశ, ఈవ్ టీజింగ్ తదితర చట్టాల గూర్చి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అలాగే బాల్యవివాహాలను కూడా అరికట్టాలని అన్నారు. బాలికా నేరాలు, హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే నేరాలను తగ్గించవచ్చన్నారు.అలాగే సైబర్ నేరాల పట్ల కూడా అవగాహన కలిగి సైబర్ నేరాలకు లోను కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సైబర్ నేరాల బారిన పడ్డ వారు తప్పక 1930 టోల్ ఫ్రీ కి కాల్ చేసి ఫిర్యాదును అందించాలన్నారు. పాఠశాల, కళాశాలలో జరిగే ఈవ్ టీజింగ్ ను నిర్మూలించాలన్నారు,అలాగే సమాజంలో మహిళలు,బాలికలు,స్త్రీ లపై జరిగే అఘాయిత్యాలపై కూడా అవగాహన కల్పించి,వాటి నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భీమేష్ రెడ్డి, ఉపాధ్యా యులు,పోలీసులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపురం విఆర్వో పై ఆర్డీఓ విచారణ

- గతంలో జిల్లా కలెక్టరేట్ కు పిర్యాదు చేసిన బొట్లపేట బాధితులు
- పని జరగాలంటే డబ్బు మూట కట్టాల్సిందే
- తమ వద్ద లక్షల రూపాయలు వసూలు చేశారంటూ ఆరోపణ
- ప్రభుత్వ భూములను డీ పట్టాలుగా మారుస్తున్న విఆర్వో
- తక్షణమే విఆర్వో పై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ కి బాధితుల వినతి
- ఆరోపణలపై తహసీల్దార్ ను కోరిన పూర్తి నివేదిక



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్** :ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతపై మరోసారి ప్రశ్నార్థక చిహ్నం పడింది.పొందూరు మండలం తండ్యాం పంచాయతీలో 2017 ,2023 సమయంలో విధులు నిర్వయించిన విఆర్వో శంకర్ రావు పలు అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్నారు. ఈయన ప్రస్తుతం కృష్ణాపురం , రాపాక విఆర్వో గా పనిచేస్తున్నారు. తండ్యం పంచాయతీలో పనిచేసిన సమయంలో తమ వద్ద లంచాలు తీసుకున్నారని గతంలో శ్రీరాం నగర్ కాలనీ ,బొట్లపేట ,తండ్యాం గ్రామస్తులతో పాటు బోట్లపేట గ్రామానికి గుర్రాల సుమంత్ కలెక్టర్ గ్రీవెన్స్ తో పాటు పీజీఆర్ ఎస్ లో పిర్యాదు చేశారు. తండ్యం ,వాంగ్రంగి లో విఆర్వో గా చేసిన సమయంలో భూములను ట్యాంపరింగ్ చేసి ఒకరి భూములను మరొకరికి దాఖలు అయ్యేలా రెవెన్యూ పత్రాలు సృష్టించాడని పిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు శుక్రవారం నాడు ఆర్డీఓ సాయి ప్రత్యూష పిర్యాదుదారుల సమక్షంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు ట్యాంపరింగ్ కు గురైన భూముల పత్రాలను ,విఆర్వో ఖాతాకు తాము వేసిన డబ్బుల వివరాల బ్యాంకు స్టేట్మెంట్ ను ఆర్డీఓ కి బాధితులు అప్పగించారు. డీ పట్టా భూములు , జిరాయితీ భూముల రిజిస్ట్రే షన్లు , పొజిషన్ సర్టిఫికెట్లు, ఇతర ఏ పని జరగాలన్నా లంచం మూట కట్టాల్సిందేనని ఆరోపించారు. ప్రతీ చిన్న విషయానికి లంచాలు తీసుకుంటున్నారని ,ప్రభుత్వ డబ్బును దుర్వినియోగం చేస్తూ ,రికార్డులను తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. తమ వద్ద నుండి లక్షల రూపాయల్లో



విఆర్వో శంకర్ రావు డబ్బులు వసూల్ చేశారన్నారు.డబ్బు ఇస్తే చాలు వేరే వాళ్ళ భూములని అయిన తప్పుడు రిజిస్ట్రేషన్లతో అప్పగించే ఘనుడు అతను అని పేర్కొన్నారు. రీ సర్వే ముందు ఉన్న భూములను రీ సర్వే తర్వాత ఎవరికి అనుగుణంగా వారికి మార్చారన్నారు. తన పదవితో రెవెన్యూ వ్యవస్థలో అవినీతికి పాల్పడుతూ ఎంతో మందిని రోడ్డున పడేశారన్నారు. జి సిగడాం మండలం వాంగ్రంగి పంచాయతీ పరిధిలో ఉన్న బొట్లపేట శివాలయానికి చెందిన వినాయక ,పార్వతీ దేవి ఆలయాల పేరుతో ఉన్న భూమిని లంచం తీసుకుని కౌలు రైతు పేరుతో తప్పుడు పాస్ పుస్తకాలు సృష్టించారన్నారు.బినామీ ల పేర్ల మీద స్థలాలు ,ప్రభుత్వ భూములను డీ పట్టాలుగా మారుస్తూ సొమ్ము పోగుచేసుకుంటున్నారని , అవినీతికి పాల్పడుతున్న విఆర్వో ను సస్పెండ్ చేయాలని , లేనియెడల కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడతామని ,అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే అమరావతి చేరుకుంటామని తెలిపారు. భూముల ట్యాంపరింగ్ పై వచ్చిన పిర్యాదు మేరకు వారం రోజుల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని పొందూరు తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల ను ,జి సిగడాం తహసీల్దార్ సరితను ఆదేశించారు. ఈ విచారణలో సర్వేయర్ గణపతి ,రెవెన్యూ సిబ్బంది, గుర్రాల సుమంత్, కిలారీ భాస్కర రావు ,మన్నె సుజన్, మన్నె శ్రీను, మేకా వెంకట రావు,రమేష్ , గడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ డిమాండ్లపై జిల్లాలో రిలే దీక్షలు

**బాపట్ల ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

అంగన్వాడీ సిబ్బంది వేతనాల పెంపు, రిటైర్డ్ అయిన వారికి గ్రాట్యుటీ అమలు వంటి డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ జిల్లాలో ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 24, 25 తేదీలలో అన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల ఎదుట రిలే దీక్షలు నిర్వహించనున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో తల్లీ--శిశు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్న అంగన్వాడీ సిబ్బందికి పనిభారం గణనీయంగా పెరిగిందని, అయితే వేతనాల్లో పెరుగుదల లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని వారు పేర్కొన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరల నేపథ్యంలో ప్రస్తుత వేతనాలతో జీవనోపాధి కష్టతరమైందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ అలిజిబెత్ ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి రాధా మాధవికి అందజేశారు. గతంలో వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు విషయాల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని



వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శైలజ, బాపట్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు హేమమాలిని తదితరులు పాల్గొన్నారు. అలాగే మార్చి 2న రాష్ట్ర స్థాయిలో మహాధర్నా నిర్వహించనున్నట్లు యూనియన్ నాయకులు వెల్లడించారు.

# కేవీకే బనవాసిలో డీఏఈఎస్ఐ (DAESI) బ్యాచ్ ప్రారంభం





**-కె రాఘవేంద్ర చౌదరి**

**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని కృషి విజ్ఞాన్ కేంద్రం బానవసి లో డీఏఈఎస్ఐ (డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్సటెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్ ) కొత్త బ్యాచ్‌ను కర్నూలు డీఆర్‌సీ ఏడీఏ అరుణ కుమారి మరియు కేవీకే బనవాసి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కే. రాఘవేంద్ర చౌదరి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కే. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, ఈ డీఏఈఎస్ఐ కోర్సులో మొత్తం 40 మంది ఇన్‌పుట్ డీలర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ కోర్సు 48 వారాల పాటు కేవీకే బనవాసిలో నిర్వహించబడుతుందని, కోర్సు పూర్తి చేసిన వారికి డీఏఈఎస్ఐ సర్టిఫికెట్ అందజేయబడుతు oదని తెలిపారు. ఈ సర్టిఫికెట్ లైసెన్స్ పునరుద్ధరణకు ఉపయోగపడటంతో పాటు, ఇన్‌పుట్ డీలర్లను పరా ఎక్స్‌టెన్షన్ ప్రొఫెషనల్స్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.అలాగే, ఈ 48 వారాల శిక్షణ కార్యక్రమంలో సమగ్ర పంట నిర్వహణ (×జవీ) పద్ధతులు, ఖర్చు తగ్గింపు సాంకేతికతలు, మరియు సాంకేతికంగా దృఢమైన వ్యవసాయ జ్ఞానం అందించబడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో డీఏఈఎస్ఐ ఫెసిలిటేటర్ మహాదేవయ్య, రైతులు, ఇన్‌పుట్ డీలర్లు మరియు కేవీకే సిబ్బంది పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.





**హోళగుంద, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి న్యూస్** – మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ద్వారం ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి అని గ్రామస్తులు,విద్యార్థులు కోరుతున్నారు.ఈ మార్గంలో ఇటీవల సీసీ రోడ్డు వేయడంతో వాహనాలు అతివేగంతో తిరుగుతుండడంతో విద్యార్థులకు ప్రమాదకరంగా మారింది.నిత్యం వాహనాలు తిరుగుతూ రద్దీగా ఉండే రోడ్డు కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు, భయాందోళనకు గురవుతున్నారు.సంబంధిత అధికారులు దృష్టి సారించి ఉన్నత పాఠశాల ప్రధాన ద్వారం వద్ద రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు స్కూల్ జోన్ బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి!



**ఫిబ్రవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం ప్రొద్దుటూరు లో చోటు చేసుకుంది. సంఘటన పై రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక మైదుకూరు రోడ్డు లోని కృతుంగా హోటల్ ఎదురుగా సినీ హబ్ కు వెళ్ళు దారిలో మలుపు వద్ద ఏపీ 39 డబ్ల్యు ఎన్ 1588 అనే నంబర్ గల లారీ మైదుకూరు వైపు నుండి వస్తూ సినీ హబ్ వైపుకు మలుపు తిప్పుతుండగా, అదే దారిలో వస్తున్న ఖాజీపేట మండలం, ఏటూరు గ్రామానికి చెందిన బంకి పునీత్ (17) తన ఏపీ 04 క్యూ 4801 నంబర్ గల బైక్ పై వస్తూ ఉండగా ప్రమాదవశాత్తు పై తెలిపిన లారీ కిందపడి అక్కడికక్కడే చనిపోయాడని వివరించారు. కాగా యర్రగుంట్ల మండలం, చిలమకూరు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ చింతల ఓబులేసు ను అదుపులోకి తీసుకుని, సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# వివాహ శుభకార్యానికి హాజరైన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



**ప్రజా జ్యోతి ఫిబ్రవరి 20 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** ఉరవకొండ నియోజకవర్గం లో, శ్రీ మూరిండ్ల ఉల్లితప్ప కోనాపురం గ్రామం, శ్రీ కురాకుల తుకారాము మరుట్ల, శ్రీ మదమంచి శివరామయ్య రాకెట్ల గ్రామం వీరి వివాహ శుభ కార్యక్రమాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి గారు, జిల్లా అధికార ప్రతినిధి వీరన్న పాల్గొన్నారు.

# హౌసింగ్ నిర్మాణాలు త్వరగా చేపట్టాలి,

## రైతులకు అవగాహన కల్పించిన ఎంపీడీవో పుల్లయ్య



**నందవరం ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ):** మండల ఫరిధిలోని నాగులదిన్నె గ్రామంలో హౌసింగ్ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు మార్చి నెలలోగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో పుల్లయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హౌసింగ్ కాంట్రాక్టర్ కు చెల్లించవలసిన మొత్తం చెల్లించాలని ఒకవేళ మీ దగ్గర డబ్బులు లేకపోతే ౨ాఎ+ ద్వారా అందిస్తామని తెలుపడమైనది.ఇంటి నిర్మాణాలు పూర్తిచేసిన వారికి ప్రభుత్వం అదనపు సహాయం కింద ఎస్సీ, బీసీ, మైనారిటీ వారికి 50000 వేల రూపాయలు, ఎస్టిలకు 70000 రూపాయలు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తారని అవగాహన కల్పించడమైనది. దీనితోపాటు గ్రామంలో ప్రతి ఒక్కరు వయస్సుతో నిమిత్తం లేకుండా అక్షరాస్యులు కావాలని దీనికి ప్రభుత్వం అక్షరాంద్ర కార్యక్రమం ప్రారంభించింది. దీని ద్వారా వాలంటీరు ప్రభుత్వం అందించిన బుక్స్ ద్వారా చదువు నేర్పిస్తారని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ ఉపయోగించుకొని అక్షరాస్యులుగా మారాలని గ్రామ ప్రజలకు సూచించారు . ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, హౌసింగ్ డి ఈ ప్రసాద్,ఏ ఈ , డిప్యూటీ ఎంపీడీవో, నాగులదిన్నె సర్పంచి,గ్రామ నాయకులు ౧. ఈరన్న,ీూూ, వెలుగు సిసి, నాగులదిన్నె పంచాయతీ కార్యదర్శి , ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# దువ్వూరులో శనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు

## - మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి

## క్వింటా మద్దతు ధర 5,875/- రూపాయిలు



**దువ్వూరు,ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలో శనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి అమర్నాథ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.మండలంలోని సెనగ పండించిన రైతులు ఈ క్రాప్ లో నమోదు చేసుకొని ఆయా గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద దగ్గరికి వెళ్లి శనగలు మద్దతు ధరతో కొనుగోలు కేంద్రం కొరకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకొవాలని.క్వింటా మద్దతు ధర 5875 రూపాయలతో సేకరిస్తారు14% శాతం తేమ వరకు ఉండాలని.రైతులు పండించిన శనగను తమ గోను సంచిలో నింపుకొని శనగ కొనుగోలు కేంద్రాల వరకు తమ సొంత రవాణా ఖర్చులతో రావాలని.అక్కడ వచ్చిన తర్వాత గోను సంచుల్లో నుంచి తీసి జల్లెడ పట్టి తిరిగ మార్క్ ఫెడ్ వారి గోను సంచిలో నింపి,కేంద్రాల్లో అమ్మిన సరుకు రైతులకు 15 రోజు లోపల నగదు జమ చేస్తారని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలియజేశారు.

# వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయున్ని కలసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే



**ఫిబ్రవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజారపు అచ్చెన్నాయుడు ని కలిసి హైకోర్టు తీర్పును ఉల్లంఘించి రైతులు,వ్యాపారుల వద్ద అక్రమంగా మార్కెట్ ఫీజు వసూలు చేస్తున్నారని, సింగిల్ పాయింట్ లెవీ విధానాన్ని పకడ్బందీగా అమలు చేసి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రికి తెలియజేసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో మార్తల రవిప్రకాష్ రెడ్డి,దేవిరెడ్డి జయరాంరెడ్డి,మార్తల సూర్యనారాయణ రెడ్డి,మార్తల రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# 16వ డివిజన్‌లో పర్యటించిన టీడీపీ సీనియర్ నాయకుడు ఏటూరు రామచంద్రారెడ్డి





**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 20 :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మరియు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకుడు ఏటూరు రామచంద్రారెడ్డి చింతకొమ్మదిన్నె మండలం, కడప కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లో పర్యటించారు.ఈ సందర్భంగా నయనవారిపల్లె, పెద్ద ముసలి రెడ్డి పల్లె, కొన్నేపల్లి గ్రామాలను సందర్శించిన ఆయన, మున్సిపల్ కార్పొరేషన్ అధికారి ఎస్ ఐ శ్రీనివాసులు తో కలిసి డ్రైనేజీ, రహదారులు, త్రాగునీటి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.గ్రామాల్లో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు గుర్తించిన ఏటూరు రామచంద్రారెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు సక్రమంగా విధులు నిర్వహించకపోవడమే పరిశుభ్రత లోపానికి కారణమని పేర్కొన్నారు. అపరిశుభ్ర వాతావరణం కొనసాగితే ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వెంటనే చర్యలు తీసుకుని గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం ప్రతినిధి ఫిబ్రవరి.. 20..( ప్రజాజ్యోతి ) :** ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం కావస్తున్న సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (సాప్ ) డైరెక్టర్ మరియు పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రంజాన్ మాసం ఆధ్యాత్మికతకు, క్రమశిక్షణకు మరియు మానవత్వానికి నిలువుటద్దమని పేర్కొన్నారు.

**ఆధ్యాత్మిక శుద్ధి:** నెల రోజుల పాటు పాటించే ఉపవాస దీక్షలు కేవలం ఆహార నియమం మాత్రమే కాదని, అవి మనసును, ఆత్మను శుద్ధి చేసి మనిషిలో సహనం, వినయం పెంపొందిస్తాయని తెలిపారు.

**సేవా గుణం:** పేదలను ఆదుకోవడం, జకాత్, ఫిత్రా వంటి దాతృత్వ కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆర్థిక సమానత్వం, సామాజిక న్యాయం సాధ్యమవుతుందని కొనియాడారు.

**సామరస్యం:** ఈ పవిత్ర మాసం సమాజంలో శాంతి, సౌభాతృత్వాలను పెంపొందిస్తుందని, ప్రతి ఒక్కరిలో మానవత్వాన్ని మేల్కొల్పుతుందని జగదీశ్వరి ఆకాంక్షించారు.

"పోలవరం నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ఈ రంజాన్ ప్రార్థనలు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి," అని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని, సోదరభావంతో మెలగాలని ఆమె పిలుపునిచ్చారు.

## ముగిసిన ధోబి ఘాట్ వివాదం



**ఫిబ్రవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**మండలంలోని కొత్తపల్లి పంచాయతీ లో దోబీఘాట్ లో తహసీల్దార్ గంగయ్య శుక్రవారం తాళాలు వేసిన ధోబి ఘాటును ప్రొద్దుటూరు తహసిల్దార్ గంగయ్య దగ్గరుండి తాళాలు తెరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్థలంలో ఫెన్సింగ్ వేసుకోవడానికి మాత్రమే అనుమతి అని, ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేయడానికి అనుమతి లేదని వివరించారు. బీసీ వెల్ఫేర్ నిధులతో అవసరమైన నిర్మాణాలకు ప్రపోజల్స్ పంపిస్తామని రజక సంఘం నాయకులకు తహసీల్దార్ తెలిపారు. ఈ గేట్ కు తాళాలు ఏర్పాటు చేసి వినియోగించుకోవాలని సూచించారు. ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా చూడాలని రజక సంఘం వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి పర్యటన వివరాలు


**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి = 20 (యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారు నేడు శనివారం నాడు ఉదయం 8:30 గంటలకు కోయిలకుంట్ల పట్టణంలోని,సంత పేట లో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.. అనంతరం కోయిలకుంట్ల పట్టణంలో జరిగే స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:30 గంటల నుండి మంత్రి గారి క్యాంపు కార్యాలయం నందు అందుబాటులో ఉంట్టారని బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు తెలియ జేయడం అయినది

## ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కొర్రపాడు గ్రామంలో పశువైద్య ఆరోగ్య శిబిరం



**ఫిబ్రవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్, ప్రొద్దుటూరు లోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం కొర్రపాడు గ్రామంలో ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబ డింది. ఈ శిబిరంలో గైనకాలజీ, మెడిసిన్ మరియు శస్త్రచికిత్సకు సంబంధించిన మొత్తం 40 కేసులకు చికిత్స అందించబడింది. అదనంగా పశువులకు క్రిమినాశనం మరియు టిక్ నివారణ కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. ఈ సేవల ద్వారా గ్రామంలోని పశువుల ఆరోగ్యం మరియు ఉత్పాదకత మెరుగుపడేలా చర్యలు తీసుకోబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డి. ఇందిర ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. రేవతి, డా. పృధ్వి శిబిరంలో చురుకుగా పాల్గొన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. లక్ష్మి కూడా పాల్గొని విలువైన సేవలు అందించారు. గ్రామ రైతులు ఈ శిబిరానికి మంచి స్పందన తెలియజేసి, తమ గ్రామానికి వచ్చి ఉచిత పశువైద్య సేవలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పశుసంవర్ధకాభివృద్ధి కోసం ఎన్ఎస్ఎస్ యూనిట్ భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగించనుందని ప్రోగ్రామ్ ఆఫీసర్ తెలియజేశారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డుకు ఎంపికైన వైస్ ప్రిన్సిపాల్ డా.సి.గంగన్న




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు గంగన్న కి కడప జిల్లా లో ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్న శ్రీ వాజ్ పేయి అద్వాని సేవా సంస్థ వ్యవస్థాపకులు పాలకొలను పీరారెడ్డి బి యస్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 22న ప్రథమ పోరాట స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 22 వర్ధంతి సందర్భంగా స్వచ్ఛందంగా నిరంతర సమాజంలో సేవలు చేస్తున్నటువంటి వారికి ఆన్లైన్ ద్వారా ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మీద (సేవా పురస్కారం) అవార్డ్స్ అందించడం జరిగింది. ప్రథమ పోరాట స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న బిరుదు ఇవ్వాలని కోరుచున్నాము. ఈ సందర్భంగా డా.గంగన్న మాట్లాడుతూ గత 27 ఏళ్ళ నుండి సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి కులాలకు అతీతంగా సమాజ సేవ కార్యక్రమాలు మరియు అన్నదాన కార్యక్రమలు మరియు కార్యక్రమాలు స్వచ్ఛందంగా సేవ చేస్తున్న గంగన్న కి ప్రథమ పోరాట స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డ్ 2026కు ఎన్నిక కావడం జరిగింది. స్వచ్ఛందంగా సమాజంలో మేం చేస్తున్న మా సేవలను గుర్తించి మాకు ఈ అవార్డ్ అందించినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. శ్రీ వాజపాయ్ అద్వానీ సంస్థ వ్యవస్థాపకులు పాలకొలను పీరారెడ్డికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగన్న తెలిపారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం




**ఫిబ్రవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సాధారణ సమావేశ భవనంలో శనివారం ఉదయం 10:30 గంటలకు సాధారణ సమావేశము జరుగుతుందని మునిసిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండా లో పేర్కొన్న 34 అంశాలపై ప్రధానంగా చర్చ సాగుతుందని వివరించారు. కావున కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది హాజరు కావాలని సూచించారు.

# గుంటూరు జీడీసీసీ బ్యాంక్ నిధుల దుర్వినియోగం కేసులో మరో అరెస్ట్

### సీసీస్ దర్యాప్తు వేగవంతం -- ఎ -10ను కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

**గుంటూరు ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** గుంటూరు జిల్లా నల్లపాడు పరిధిలోని జీడీసీసీ బ్యాంక్‌లో జరిగిన నిధుల దుర్వినియోగం కేసులో మరో నిందితుడిని జిల్లా క్రైమ్ బ్రాంచ్ (సీసీస్ ) పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, సీసీస్ డీఎస్పీ బి.వి. మధుసూదనరావు ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో ఎ -10 నిందితుడు వెలిసెల ఏడుకొండలు అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.2025 నవంబర్ 28న నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన క్రైమ్ నం.1281/2025 కేసులో, బ్యాంక్ నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదు అనంతరం దర్యాప్తును సీసీస్ విభాగానికి అప్పగించగా, నిందితుల పాత్రపై సవివరంగా పరిశీలించారు.దర్యాప్తులో భాగంగా ఎ -10గా పేర్కొన్న వెలిసెల ఏడుకొండలను శుక్రవారం ఉదయం గుంటూరు పట్టణంలోని జీటీ రోడ్డులో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆయన కూడా మోసపూరిత నిర్ణయాల్లో భాగస్వామిగా ఉన్నట్లు తేలినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసులో అప్పటి బ్యాంక్ నిర్వాహకులు, కమిటీ సభ్యులు కలిసి నిబంధనలు ఉల్లంఘిస్తూ తీసుకున్న



నిర్ణయాల వల్ల బ్యాంకుకు గణనీయమైన ఆర్థిక నష్టం వాటిల్లినట్లు అధికారిక విచారణలో నిర్ధారణ అయింది. డివిజినల్ కో–ఆపరేటివ్ అధికారుల ఫిర్యాదు మేరకు 120(బి), 420, 409, ఆర్/ డబ్ల్యు, 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయబడింది.అరెస్ట్ చేసిన నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి 14 రోజుల న్యాయస్థాన కస్టడీకి ఆదేశించారు.ఇక ఈ కేసులో మరికొంతమంది నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని సీసీస్ అధికారులు తెలిపారు.

# మానవత్వమే మతం.. సాయమే లక్ష్యం ముఖ్యమంత్రి సహాయ నిధితో నిరుపేదలకు కొండంత అండ.

### రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారు నాయక్

### రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బి. విజయ్ నాయక్

**పోలవరం ప్రతినిధి ఫిబ్రవరి 20.. ( ప్రజాజ్యోతి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి ( సిఎం ఆర్ ఎఫ్ ) నిరుపేదల ఆరోగ్య భద్రతకు భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారు నాయక్ అన్నారు. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో, అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సుగాలి సాలమ్మ అనే మహిళకు మంజూరైన రూ. 1,00,000 (లక్ష రూపాయల) విలువైన చెక్కును ఆయ న అందజేశారు.రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బి. విజయ్ నాయక్ తో కలిసి ఆయన ఈ చెక్కును బాధితురాలికి అందజేశారు.

**ప్రభుత్వ లక్ష్యం అదే..** ఈ సందర్భంగా ధారు నాయక్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఆపదలో ఉండి వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న గిరిజన సోదరులకు, వెనుకబడిన వర్గాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరప్రసాద మని కొనియాడారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి అందే ప్రతి విన్నపాన్ని సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులతో



పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు దుర్గారావు ఆర్గనైజింగ్ సెక్రటరీస్వామ్ల నాయక్ పార్లమెంట్ అధ్యక్షులుమరియు ఇతర కూటమి ముఖ్య నాయకులు. కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారు ?తమ కష్ట కాలంలో లక్ష రూపాయల భారీ ఆర్థిక సాయం అందేలా చొరవ చూపిన ఎస్టీ సెల్ నాయకులకు మరియు ప్రభుత్వానికి సుగాలి సాలమ్మ కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సాయం తన చికిత్సకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

## 6వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల.

### ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు




**రుద్రవరం ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండల కేంద్రం రుద్రవరంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఇందుకు సంబంధించిన వివరాలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. 23-02-2026 నుండి 31-03-2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

**ముఖ్య తేదీలు:**
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 23 ఫిబ్రవరి 2026
దరఖాస్తు చివరి తేదీ: 31 మార్చి 2026
ప్రవేశ పరీక్ష తేదీ: 12 ఏప్రిల్ 2026
(ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు)

**పరీక్ష ఫీజు:**
ఓసి, బిసి: రూ. 200/-
ఎస్సీ, ఎస్టీ: రూ. 125/-

**అర్హతలు:**
2024--25, 2025--26 విద్యా సంవత్సరాల్లో 4వ, 5వ తరగతులు చదివి ప్రమోషన్‌కు అర్హత కలిగి ఉండాలి.

**ఓసి, బిసి విద్యార్థులు:**
1 సెప్టెంబర్ 2014 నుండి 31 ఆగస్టు 2016 మధ్య జన్మించి ఉండాలి.

**ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు:**
1 సెప్టెంబర్ 2012 నుండి 31 ఆగస్టు 2016 మధ్య జన్మించి ఉండాలి.

ఆసక్తి గల విద్యార్థులు www.cse.ap.gov.in లేదా www.apms.apcfss.in? వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అదనపు సమాచారం మరియు సహాయం కోసం రుద్రవరం మండలంలోని ఆదర్శ పాఠశాలను 9849215838, 9052577016 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ బి. రామకృష్ణ

### టేకులబోరు జూనియర్ కాలేజీలో అవగాహన కార్యక్రమం




**కూనవరం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**కూనవరం మండలంలోని టేకులబోరు జూనియర్ కాలేజీలో శుక్రవారం సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూనవరం ఎస్ఐ బి. రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని--విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు.సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ పంచుకోవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా యువత శక్తి యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మైనర్లు వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్లరాదని, గంజాయి వంటి పదార్థాల వల్ల భవిష్యత్ నాశనం అవుతుందని హెచ్చరించారు.అమ్మాయిలు సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వాట్సాప్ డీపీగా వ్యక్తిగత ఫోటోలు పెట్టడంలో జాగ్రత్త వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని పలు సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

# స్కూల్ గేట్కు కరెంట్ వచ్చే ప్రమాదం

## ట్రాన్స్ఫార్మర్ తొలగించాలి అని డిమాండ్

## ఉపాధ్యాయులు చెప్పిన స్పందించని అధికారులు





**ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి)మైలవరం :** కడప జిల్లా మైలవరం మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చిన్నారుల ప్రాణాలకు ముప్పుగా మారింది. పాఠశాల ప్రధాన గేటు పక్కనే ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్కు సంబంధించిన ఆర్ట్ (ఎర్తింగ్) స్కూల్ ఆవరణలోపల ఏర్పాటు చేయబడటంతో విద్యార్థుల భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.వర్షాకాలంలో ట్రాన్స్ఫార్మర్ ఎర్తింగ్ ద్వారా విద్యుత్ ప్రవాహం స్కూల్ ప్రధాన గేటుకు చేరే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షం పడిన సమయంలో స్కూల్ గేటును తాకినప్పుడు కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు ఈ గేటు ద్వారా రాకపోకలు సాగిస్తుండటంతో ఎప్పుడైనా అనుకోని ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు స్థానికులు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు కూడా సమాచారం అందించి నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. చిన్నారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాల సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ను వెంటనే అక్కడి నుంచి తొలగించి సురక్షిత ప్రదేశానికి మార్చాలని గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం సంభవించేలోపు సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గుత్తి లో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ప్రభుత్వం ద్వారా ఎంపికైన లాయర్ పరమేశ్వర రెడ్డి గుత్తి జోన్ వేమన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**గుత్తి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మండలం గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గౌరవాధ్యక్షుడు డాక్టర్ సి వెంకటేశ్వర్ రెడ్డి గారు వ్యవస్థాపక అధ్యక్షులు, పామిరెడ్డి వెంకటరామిరెడ్డి గారు అలాగే వేమన కమిటీ అధ్యక్షులు తెగదొడ్డి తిమ్మారెడ్డి కార్యదర్శి కొచ్చేరువు సూర్యనారాయణ రెడ్డి అలాగే అలాగే వేమన కమిటీ నాయకులు భాస్కర్ రెడ్డి విరుపాక్ష రెడ్డి చితంబర్ రెడ్డి లక్ష్మయ్య బీసీ కన్వీనర్ వేమన కమిటీ రామచంద్ర ఎస్సీ కమిటీ కన్వీనర్ జానకిరామిరెడ్డి సలహాదారులు శివారెడ్డి ఆహ్వానితులు రాజశేఖర్ రెడ్డి ఆహ్వానితులు గంగాధర స్వామి పండితులు జయం మాణిక్యం వేమన కమిటీ సీనియర్ నాయకులు వెంకటరమణ గుత్తి ఆర్ఎస్ వేమన కమిటీ నాయకులు మనోజ్ కుమార్ రెడ్డి వేమన కమిటీ నాయకులు పాల నాగేశ్వరరెడ్డి రైతు సంఘం నాయకులు ఈరోజు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎంపిక కాబడినటువంటి లాయర్ పరమేశ్వర్ రెడ్డి గారిని వేమన కమిటీ ఘనంగా సత్కరించింది ఈ సందర్భంగా చీమల వెంకటేశ్వర్ రెడ్డి లాయర్ ఉద్దేశించి సమాజంలో జరుగుతున్నటువంటి రుగ్మతలను రూపుమాపాలంటే కులాలకు మతాలకు రాజకీయ మతా రాజకీయాలకు అతీతంగా సేవలు అందించి మంచి పేరు తీసుకొచ్చి నటువంటి పరమేశ్వర్ రెడ్డి గురించి కొనియాడిది అలాగే వేమన కమిటీ అధ్యక్షులు తెగ దొడ్డి తిమ్మారెడ్డి మాట్లాడుతూ తన లాయర్ వృద్ధిలో అత్యున్నతమైనటువంటి వృత్తిపర నైపుణ్యాలను పెంపొందించుకొని సామాన్యులకు అందరికీ సేవలు అందించి వేమన కమిటీకి మరియు వారి కుటుంబానికి సమాజానికి మంచి పేరు తెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పామిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వేమన కమిటీ ఏర్పాటు చేసిన రోజు పరమేశ్వర్ రెడ్డి లాయర్ గా ఉంటూ ఒక విలువైన సమాచారాన్ని నాటి సమావేశంలో అందరి సమక్షంలో తెలిపిన అది ఏమంటే కులాలు మతాలకు అలాగే రాజకీయాలకు అతీతంగా వేమన కమిటీ పెద్దఎత్తున ఈ గుత్తి జోనులో చాలా బాగా పనిచేయాలని నేను ఎప్పుడైనా గాని కమిటీకి నా సాయ శక్తుల కృషి చేస్తానని వాగ్దానం చేసి సామాన్య ప్రజలకు సేవలు అందించే విధంగా కృషి చేస్తానని సేవలు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అందరూ కూడా ఎంపికైన పరమేశ్వర్ రెడ్డి గారిని దుశ్యాలవ పూలదండ పూలదండలతో ఘనంగా వేమన కమిటీ సన్మానించడం జరిగినది సన్మాన గ్రహీత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ నమస్సుమాంజలు తెలియజేసిరి ఈ కార్యక్రమంలో అనేకమంది తదితరులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలియజేశారు

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి వైభవంగా వడిబియ్యం కార్యక్రమం





**చాగలమర్రి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి పట్టణములో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి శుక్రవారం సందర్భంగా విశేష పూజలు జరిపించారు.ఆలయ పూజారి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి దశ దీప హారతులు ఇచ్చారు.ఆలయం చుట్టూ అమ్మవారి రథ సేవ నిర్వహించారు.మహిళల ఆధ్వర్యములో అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఉభయదారులుగా మాలేపాటి సత్యనారాయణ సతీమణి పద్మావతి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ ,ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , కమిటీ సభ్యులు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ప్రమోద్



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** రంజాన్ మాసం రెండవ రోజు శుక్రవారం ఉపవాస దీక్షల విరమణ అనగా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాత మసీదు జామియా మర్కస్ మస్జిద్ లో డిఎస్పి ప్రమోద్ ముస్లిం సోదరులతో కలిసి ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజీ మతపెద్ద పాత మసీదు ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ మరియు ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ భాష కౌన్సిలర్ ఎస్ హుస్సేన్ భాష ఏఎన్ఆర్ చికెన్ సెంటర్ హుస్సేన్ భాష గౌస్ హజరత్ హకీం మహబూబ్ బాషా ఈనాడు సర్దార్ భాయ్ ట్రెజరర్ పండ్లమండి షర్బుద్దీన్ రెహమాన్ చాక్లెట్ భాష పాల్గొని డిఎస్పి కి సన్మానం చేసి ప్రార్థనలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాసపు శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన మాసం ఈ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలో దానధర్మాలు ఐదు పుట్ల నమాజులు ఖురాన్ చదవడం ప్రత్యేకత ప్రత్యేకత అన్నారు. ఆళ్లగడ్డలో అన్ని మతాలవారు హిందూ,ముస్లిమ్స్ మరియు క్రిస్టియన్స్ సోదరా భావంతో ఉండడం పండగ చేసుకోవడం చాలా సంతోషం అన్నారు ముస్లిం సోదరులందరూ స్నేహభావంతో సమాజ హితంతో మెలగాలని సూచించారు ఈ సందర్భంగా మత పెద్ద మహమ్మద్ జాఫర్ సాదిక్ మాట్లాడుతూ రంజాన్ మాసం అల్లా ఇచ్చిన ఒక గొప్ప వరం ముస్లిం సోదరులకు అలాగే దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలో ఉద్భవించడం జరిగిందన్నారు రంజాన్ మాసం లో ముస్లింలు ఉపవాసాలు వలన ఆత్మ శుద్ధి నియంత్రణ దైవచింతన క్రమశిక్షణ సేవాభావము తల్లిదండ్రుల యందు బంధువుల యందు మంచిగా మెలగడం భావాలు కలుగుతాయి అన్నారు.

# సాగునీటి సరఫరాను మెరుగుపరచండి

## కో క్లస్టర్ ఇంచార్జ్ రారావి సిద్దు



**హోళగుంద, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల కేంద్రంలోని తుంగభద్ర దిగువ స్థాయి కాలువ 56వ డిస్ట్రిబ్యూటరీ వద్ద సాగునీరు సరఫరాలు తరచూ అంతరాయం ఏర్పడుతుందని, రైతులకు ఇబ్బంది కలగకుండా నూతన కంట్రోల్ పాయింట్ నిర్మాణం, మరమ్మతులు చేయాలని డిస్ట్రి బ్యూటరీ కమిటీ మెంబర్ ఎల్లప్ప తనయుడు,టీడీపీ కో క్లస్టర్ ఇంచార్జ్ రారావి సిద్దు అధికారులను కోరారు.రాబోయే ఖరీఫ్ పంట కాలం నాటికి రైతులకు నీటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలని వర్క్ ఇన్స్పెక్టర్ చంద్రను కోరారు.సాగునీటి సరఫరాను మెరుగుపరచి రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.వర్క్ ఇన్స్పెక్టర్ చంద్ర,లష్కర్లు శివన్న,కిష్టప్పలు మాట్లాడుతూ మరమ్మత్తుల ఆవశ్యకతపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని అన్నారు

# దళిత సంక్షేమ కుటుంబం చింతూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కొక్కెరపాటి రవీంద్ర కి సన్మానం.



**కూనవరం,ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి ) :** కూనవరం మండలం కూనవరం మేజర్ పంచాయతీలో జరిగిన అవినీతిపై ఆరు నెలలపాటు సుదీర్ఘకాలం పోరాటం చేసి 25 లక్షల పైచిలుక అవినీతినీ బయటపెట్టి, పంచాయతీ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేపించిన కొక్కెరపాటి రవీంద్ర కి దళిత సంక్షేమ కుటుంబం చింతూరు డివిజన్ వారు ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాగం రాయటానికి ఒక్కడే అహర్నిశలు శ్రమచేసి మనకి అనేక హక్కులు కల్పించారు ఆ హక్కుల్లో భాగంగా కూనవరం పంచాయతీలో భారత రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును ఉపయోగించుకొని కోట్ల రూపాలు అవినీతి దండుకున్న అవినీతిపరులు వెలికి తీసిన కొక్కెరపాటి రవీందర్ కి అభినందనలు తెలియజేస్తూ సన్మానం చేస్తున్నామని ఇదే విధంగా దళితులు ఎక్కడున్నా ఈయన పోరాటం స్ఫూర్తితో మరింత మంది ముందుకు సాగాలని అన్నారు. దళిత సంక్షేమ కుటుంబం డివిజన్ కమిటీ దళితుల కోసం అహర్నిశలు శ్రమ చేస్తుందని దళితులకు అన్యాయం జరిగితే కచ్చితంగా అక్కడ దళిత కుటుంబ సంక్షేమం కమిటీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాలుమండల గౌరవాధ్యక్షు గుబ్బల ఆనంద కుమారు, పత్రా జీవరత్నం డివిజన్ యువజన కమిటీ సభ్యులు యువజన కమిటీ సభ్యుడు గంటల కిరణ్, మహిళా సంఘం అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి చింతూరు జోనల్ కమిటీ సభ్యులు కిలో లక్ష్మి, కూనవరం మండలం నాయకులు సుధా వెంకన్న కొత్తపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో 10 కుటుంబాల చేరిక “పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి -- ఫిబ్రవరి 20:** చింతకొమ్మదిన్నె మండలం బుసిరెడ్డిపల్లి పంచాయతీ సీతారామపురం గ్రామంలో 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామానికి చెందిన నిమ్మకాయల బాలిరెడ్డి, రామచంద్రారెడ్డి, శేషారెడ్డి, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సురేష్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, చంద్ర రెడ్డి తదితరులు తమ అనుచరులతో కలిసి వైయస్సార్సీపీని వీడి టిడిపిలో చేరారు.ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, ఉద్యోగస్తులకు మేలు జరగాలంటే అది తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివో యాలకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ పిడికి వినతి పత్రం



**రామాపురం ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** రామాపురం మండలంలో పనిచేస్తున్న వివోఏలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఈరోజు ఉదయం డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని 10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని వేతనం 26 వేల రూపాయలు పెంచాలని అర్హత కలిగిన వివో ఏ లను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని పెండింగ్లో ఉన్న శ్రీనిధి ఇన్సెంటివ్ వెంటనే ఇవ్వాలని వివోఏలకు పనివారం తగ్గించి అక్రమ తొలగింపులు ఆపాలని స్వయం సహాయక సంఘాలకు గ్రామ పరిధిలో భవనాలు ఏర్పాటు చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అందరికీ అందుబాటులో యూనియన్ బ్యాంక్ సేవలు

## యూనియన్ బ్యాంక్ జోనల్ హెడ్ శ్రీనివాస కుమార్




**రామాపురం ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** అందరికీ అందుబాటులో యూనియన్ బ్యాంక్ సేవలు ఉంటాయని తిరుపతి యూనియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ శ్రీనివాస కుమార్ అన్నారు ఈరోజు మండల కేంద్రమైన రామాపురంలో యూనియన్ బ్యాంక్ నూతన భవనం ప్రారంభోత్సవం జరిగింది ఈ పురాణం ఉత్సవానికి ప్రముఖులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని బ్యాంకులు కంటే యూనియన్ బ్యాంక్ సేవలు అన్ని విధాల అందరికీ అందుబాటులో ఉంటుందని చెప్పారు ప్రస్తుతం నడుస్తున్న ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో కూడా యూనియన్ బ్యాంక్ అనుసంధానంతో నడుస్తున్నాయని అవసరమైన చోట అన్నిచోట్ల బ్యాంకు సేవలో ప్రారంభించామని చెప్పారు ప్రజలకు ఖాతాదారులకు ఎన్నారైలకు అందరికీ అన్ని విధాల అందుబాటులో ఉంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో కడప యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ లక్ష్మీ తులసి మాట్లాడుతూ అవసరమైన చోట యూనియన్ బ్యాంకులు ప్రారంభించామని మరికొన్నిచోట్ల తొందరలో ప్రారంభిస్తామని చెప్పారు యూనియన్ బ్యాంక్ సేవలు అందరికీ అన్ని విధాల అందుబాటులో ఉంటాయని చెప్పారు స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజా రెడ్డి మాట్లాడుతూ రామాపురం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు స్వయం సహాయక సంఘాలకు ఎన్నారైలకు ఖాతాదారులకు అన్ని విధాల బ్యాంకు సేవలు అందిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు స్వయం సహాయక సంఘాలకు అందరికీ యూనియన్ బ్యాంక్ అందుబాటులో ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి స్వయం సహాయక సంఘాల ఏపిఎం ఖాదరవల్లి సీసీలు నాగరాజు శ్రీనివాసరాజు రెడ్డి బాబు నరసింహులు గంగాధర ఎల్సి శ్రీనివాసులు యూనియన్ బ్యాంక్ భవన కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు స్వయం సహాయక వివోఏలు పాల్గొన్నారు.

## శనగ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి - జాయింట్ కలెక్టర్




**ఫిబ్రవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా ఏర్పాటు చేసిన 21శనగ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా పేర్కొన్నారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ వారు రాజుపాలెం మండలం లో రైతు సేవా కేంద్రం మరియు ప్రొద్దుటూరు లో వ్యవసాయ మార్కెట్ కమిటీ లో శెనగ కొనుగోలు కేంద్రాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ....రైతులు కోసిన శెనగ పంటను బాగా ఆరబెట్టి శుభ్రం చేసుకొన తేమ శాతం 14 శాతం లోపు ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాల్సిందిగా రైతులను కోరారు.రైతులకు కొనుగోలు ప్రక్రియను పూర్తిగా అధికారుల ద్వారా వివరించారు. జెసి పర్యటనలో ఏపీ మార్క్ ఫెడ్ డి ఎం పరిమళ జ్యోతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం లోని పలు హోటల్స్ లో ఆహార తనిఖీ చేపట్టిన ఫుడ్ సేఫ్టీ అధికారులు



**ఫిబ్రవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కాలం చెల్లిన ఆహార పదార్థాలను హోటల్స్ లలో వినియోగించ రాదని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ రామచంద్ర తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్, మరియు ఫుడ్ సేఫ్టీ అధికారి హరితతో కలిసి పలు హోటల్స్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్స్ కంట్రోలర్ మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని పలు రెస్టారెంట్లు మరియు హలీం సెంటర్స్ లలో తనిఖీల్లో భాగంగా..శుచి, శుభ్రతకు లోబడి ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని సూచించారు. ఆహార నాణ్యత ప్రమాణాలను పాటించని హోటల్స్ కు నోటీసులు జారీ చేశారు. ఎఫ్ ఎస్ ఎస్ యాక్ట్ 2006 ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటించని హోటల్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హోటల్స్ యాజమాన్యాలను హెచ్చరిస్తూ నోటీసులు జారీ చేశారు.

## కూనవరం క్రికెట్ ట్రోఫీ కి లక్ష రూపాయలు విరాళం అందించిన కంబాల శ్రీనివాసరావు



**కూనవరం,ఫిబ్రవరి 20( ప్రజాజోతి ) :** పోలవరం జిల్లా కూనవరం లో జరుగుతున్న క్రికెట్ ట్రోఫీకి విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ కంబాల శ్రీనివాసరావు కూనవరం ప్రైమరీ లీగ్ సీజన్ .1 ట్రోఫీ కి100000 ఒకలక్ష రూపాయలు విరాళంగా అందించారు.. అదేవిధంగా ఆదివాసి రేలా క్రికెట్ టీం కూనవరం వారికి 10.000పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కంబాల శ్రీనివాసరావు బృందం. విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన పోలవరం జిల్లా ఇన్చార్జ్. కడబాల .సుధా హాజరయ్యారు. క్రికెట్ మేనేజ్మెంట్ వారికి కంబాల శ్రీనివాస్ రావు తరఫునుండి లక్ష రూపాయలు చెక్ ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్ సీనియర్ నాయకులు నోముల రామారావు పాయం .వెంకయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు

## గుత్తి లోని రాజీవ్ గాంధీ సర్కిల్ లో వాటర్ పైప్లైన్లు మరమ్మత్తులు చేసి గుంతలు పూడ్చకుండా వదిలేసిన మునిసిపాలిటీ అధికారులు



**గుత్తి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మండలం గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గాంధీ సర్కిల్లో గత కొన్ని రోజులుగా గుంతలు పూడ్చకుండా ఇలా వదిలేశారు సత్యసాయి వాటర్ పైప్లైన్ మరమ్మతులు చేసి దాదాపుగా 10 రోజులు అవుతున్న ఈ గుంట పూడ్చకుండా ఇలా వదిలేశారు. అలా వదిలేయడం వల్ల కూడలిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువైతుంది అందువలన వాహనదారులకు ఇక్కడ నిత్యం తిరిగే ప్రజలకు ఇబ్బందికరంగా మారింది దీనిపై మున్సిపాలిటీ కమిషనర్ మున్సిపా లిటీ అధికారులు స్పందించి చర్యలు తీసుకుని తొందరగా పూడ్చాలని స్థానికులు కోరుచున్నారు

## వధూవరులను ఆశీర్వదించిన పుత్తా నరసింహారెడ్డి



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి । ఫిబ్రవరి 20 :** చింతకొమ్మదిన్నె మండలం బాలుపల్లి గ్రామానికి చెందిన గోపాల్ యాదవ్ గారి కుమారుడి వివాహ వేడుకకు శుక్రవారం పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యారు.వివాహ వేడుకలో పాల్గొన్న ఆయన నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

## భారతి సిమెంట్స్ వద్ద ఉద్రిక్తత!

భూములు కోల్పోయిన కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని గ్రామస్థుల ఆందోళన.



**ఫిబ్రవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఉద్యోగాలు ఇచ్చినా జీతాలు సరిపోవడం లేదని కార్మికుల ఆవేదన. నిర్వాసితులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపణలు. పెద్ద సంఖ్యలో ఫ్యాక్టరీ గేటు ముందు చేరుకున్న బాధిత కుటుంబాలు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో భారీగా మోహరించిన పోలీసులు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు కట్టుదిట్టం. సమస్యలు పరిష్కరించేవరకు ఆందోళన కొనసాగిస్తామని బాధితుల హెచ్చరిక. అధికారులతో చర్చలు జరపాలని డిమాండ్ చేసిన స్థానికులు. ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో అప్రమత్తమైన పోలీసులు.

## స్వయం సహాయక సంఘాల వివరాలు సెర్ఫ్ యాప్ లో నమోదు చేయాలి

### డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వరరావు



**రామాపురం ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** రామాపురం మండలంలోని స్వయం సహాయక సభ్యుల వివరాలను సర్ఫ్ యాప్ నందు నమోదు చేయాలని అన్నమయ్య జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు ఈరోజు మండల కేంద్రమైన రామాపురంలోని ఎస్ హెచ్ జి లకు సంబంధించి ఈనారి సిఆర్పి ల ద్వారా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు సంఘ సభ్యుల కుటుంబ సభ్యుల జీవనోపాధి మరియు ఆదాయ ఖర్చుల నెలవారి వివరాలను సర్ఫ్ యాప్ నందు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు ఇందుకు గ్రామాల్లో నియమించిన సీసీలు వివోఏలు క్రమం తప్పకుండా ఎస్ హెచ్ జి ల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని చెప్పారు సంఘ సభ్యుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి వారు తీసుకుంటున్న రుణాలు ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎల్సి శ్రీనివాసులు ఏపిఎం ఖాదరవల్లి సీసీలు నాగరాజు శ్రీనివాసరాజు రెడ్డి బాబు నరసింహులు గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** సబ్ స్టేషన్ మెయింటినెన్స్ , ఇతర మరమత్తులు చేయుటకు లోలుగు సబ్ స్టేషన్ పరిధిలో రేపు ఆదివారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ తెలిపారు. ఆ సబ్ స్టేషన్ పరిధిలో గల లోలుగు, మరియు ఇండస్ట్రియల్, బాణం,తానేశీ, బాపిరాజుపేట, దల్లిపేట, పుల్లాజిపేట, బురిడీకంచరాం, నందివాడ,నరసాపురం, అగ్రహారం, కేశవదాస్ పురం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 1 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ,ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

# నాడు హామీ.. నేడు అభివృద్ధి గిరిజన పల్లెల రూపురేఖలు మార్చిన 'మాట తప్పని' నాయకత్వం!

### మాటలు కాదు.. చేతలే ముఖ్యం" అని నిరూపిస్తూ, పోలవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపే దిశగా సాగుతున్న అలుపెరుగని ప్రస్థానం.

ఫిబ్రవరి.. 20( జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)

నిర్లక్ష్యానికి గురైన రహదారులు.. దశాబ్దాల కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు.. వాటన్నింటికీ ఇప్పుడు మోక్షం లభించింది.పోలవరం నియోజకవర్గ ప్రజా ప్రతినిధి, అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కృషితో నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు అద్దంలా మెరుస్తున్నాయి. “మాటలు కాదు.. మట్టి మీద ముద్ర వేయడమే ముఖ్యం” అనే సంకల్పంతో ఆయన కోట్ల రూపాయల నిధులతో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు.

?నియోజకవర్గ వ్యాప్తంగా రూ.34 కోట్లకు పైగా వ్యయంతో రహదారుల నిర్మాణం

?ఎమ్మెల్యే చొరవతో గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో నిధులు మంజూరై, పనులు శరవేగంగా పూర్తయ్యాయి.

**పూర్తి చేసిన ప్రధాన రహదారుల వివరాలు ఇలా ఉన్నాయి:**



రహదారి పేరు మంజూరైన నిధులు (రూపాయల్లో)
ములగలంపల్లి -- జొన్నవారిగూడెం 5.38 కోట్లు
బుట్టాయగూడెం -- జంగారెడ్డిగూడెం 4.50 కోట్లు
చింతలపూడి -- రావికంపాడు 4.22 కోట్లు
ములగలంపల్లి - జంగారెడ్డిగూడెం 4.00 కోట్లు
పోలవరం -- కొయ్యలగూడెం 3.40 కోట్లు
నరసన్నపాలెం - ధర్మారావుపేట 3.10 కోట్లు
బయ్యనగూడెం -- బొత్తప్పగూడెం 3.00 కోట్లు
కన్నాపురం - పులిరామన్నగూడెం 3.00 కోట్లు
బండివారిగూడెం - పుట్రేపు 1.75 కోట్లు
సున్నపరాల్లపల్లి - గట్టుగూడెం 1.40 కోట్లు
వేపులపాడు -- అంకన్నగూడెం 1.16 కోట్లు
కన్నాయిగూడెం -- పొంగుటూరు 1.00 కోటి
పందిరిమామిడి గూడెం - ఇనుమూరు 91 లక్షలు

**ప్రజల జీవితాల్లో నవశకం:**
ఈ రహదారుల నిర్మాణంతో నియోజకవర్గంలోని కుగ్రామాలకు సైతం రవాణా సౌకర్యం మెరుగుపడింది.

**రైతన్నలకు ఊరట:**
పంట పొలాల నుండి మార్కెట్కు ఉత్పత్తులను తరలించడం సులభమైంది.

**విద్య వైద్యం:** అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు చేరుకోవడం, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం ఇప్పుడు మరింత వేగవంతమైంది.

**ఆర్థిక వృద్ధి:** రవాణా మెరుగుపడటంతో స్థానిక వ్యాపారాలు మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఊపందుకున్నాయి.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు...**?ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. “సమస్య ఏదైనా, పరిష్కారం చిర్రి బాలరాజు” అనే నమ్మకం నియోజకవర్గ ప్రజల్లో బలంగా నాటుకుపోయింది.

”అభివృద్ధి అంటే కేవలం భవనాలు కాదు, సామాన్యుడి జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే” అని నిరూపిస్తూ, పోలవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు.

# న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా

**తాళ్లపూడి, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి న్యూస్ :** సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తాళ్లపూడి గోపాలపురం బ్రాంచులకు సంబంధించిన ఉద్యోగులు తాళ్లపూడి జిల్లా సహకార బ్యాంకు నందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా సహకార సంఘ ఉద్యోగుల వర్కింగ్ ప్రెసిడెంట్ బొర్రా రామచంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2051 సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్ఎర్ పాలసీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం 2019 వ సంవత్సరంలో జీవో 36 ను విడుదల చేయడం జరిగిందని కాని రాష్ట్రస్థాయిలో ఎస్ ఎల్ ఈ సి జిల్లాస్థాయిలో డీఎల్ఆసి లు అమలుకు చర్యలుతీసుకోవలసి



ఉండగా ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు .2019 సం మరియు 2024 వేతన సవరణ, ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 62 వరకు పెంచాలన్నారు.2019 తరువాత సంఘాలలో చేరిన ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి కొన్ని అంశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అనేక విజ్ఞప్తులు చేసిన ఫలితం లేకపోవడంతో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మేడూరి పోచారావు, కొలపర్తి గంగాధర్ రావు, పాపులు శ్రీనివాస్ ,కొల్లు శేఖర్, హర్షవర్ధన్ రావు, పోసారావు, దుర్గాప్రసాద్ ఆయా సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు

## మహిళా భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి

-- రాజానగరం పరిధిలో అవగాహన సదస్సులు



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి , శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 20 ::** రాజానగరం, కోరుకొండ, గోకవరం పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో మహిళా రక్షణపై శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. నార్త్ జోన్ డీఎస్పీ పి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో నార్త్ జోన్ శక్తి టీం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. మహిళలపై జరుగుతున్న అకృత్యాలను ఎలా ఎదుర్కోవాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు వివరించారు.సమాజంలో మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డీఎస్పీ స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా ఆపద పరిస్థితి ఎదురైనప్పుడు వెంటనే పోలీసుల సహాయం తీసుకోవాలని తెలిపారు. మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని, చట్టం వారి రక్షణకు ఉందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడంతో పాటు భద్రతపై అవగాహన కల్పించింది

## ఏపీ మోడల్ స్కూల్లో6 తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు




**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** ఏపీ మోడల్ స్కూల్లో 2026 27 విద్యాసంస్థలకు సంబంధించిన ఆరో తరగతి ప్రవేశం కొరకు ఈనెల 23 నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్. వారాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు సందర్భంగా ఈనెల 23 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకోవచ్చున్నారు ఆన్లైన్ కు విద్యార్థి చదువుతున్న స్టడీ సర్టిఫికెట్ అమ్మ నాన్న విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్లు ఆన్లైన్ లో పొందుపరచాలన్నారు ఎస్సీ ఎస్టీలకు 125 రూపాయలు బీసీ ఓసీలకు 200 రూపాయలు ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు ఏప్రిల్ 12వ తేదీన ఆదివారం ఏపీ మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు పూర్తి చేసిన దరఖాస్తులను ఏపీ మోడల్ స్కూల్ లో అప్పగించాలన్నారు వివరాలు కోసం 77 806 24 220 నెంబర్ ని సంప్రదించమన్నారు.

## అనారోగ్య తో మరణించిన వైయస్సార్సీపి సీనియర్ కార్యకర్త కు నివాళులు అర్పించిన: ఎమ్మెల్యే దాసరి సుధ



**గోపవరం ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ మండలం పుట్టాయపల్లె గ్రామంలో వై.యస్.ఆర్.సి పార్టీ కార్యకర్త గొడుగునూరు సుబ్బయ్య గారు అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది .ఇది తెలిసిన వెంటనే వారి స్వగృహానికి వెళ్లి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీమతి డా.దాసరి సుధ ధైర్యం గా ఉండాలని వారిని ఓదార్చడం జరిగింది ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ శ్రీ రాజ గోపాల్ రెడ్డి,మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు శ్రీ సుందర రామిరెడ్డి, జడ్.పి. టి.సి పోలి రెడ్డి,రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి పెద్ద పోలిరెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీరాములు,పార్టీ బూత్ కన్వీనర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యద్దా రెడ్డి,జిల్లా రైతు ప్రభాగం ప్రధాన కార్యదర్శి చెన్న కృష్ణా రెడ్డి,వీ=ఖీ రమణా రెడ్డి,ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు

## తంగెళ్ళ హార్ట్ కేర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి , శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 20 ::** కాకినాడ టౌన్ సూర్యారావుపేట లో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ సోదరుడు ప్రముఖ డాక్టర్ తంగెళ్ళ వెంకటేశ్వరరావు నూతనంగా ఏర్పాటు చేసిన తంగెళ్ల హార్ట్ కేర్ హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ వెంకటేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ వెంకటేశ్వరరావు గారు కావాలనుకుంటే హైదరాబాద్, అమరావతి వంటి నాగరాలలో తన హాస్పటల్ పెట్టవచ్చు అని కానీ తన అన్నయ్య గారైన తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ గారి నియోజకవర్గం లో ప్రజలకు కోసం ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం జనసేన నాయకులు పెండెం దొరబాబు,ముత్తా శశిధర్,అశోక్, సత్య,తదితరు ప్రముఖులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న పలువురికి కంబాల చేయూత





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి , శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 20 ::** కష్టాల్లో ఉన్న సహాయం చేయాలని కోరిన గోకవంలోని పలువురి దళితులకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు సహాయం అందించారు. గోకవరం సంజీవ్ నగర్ కి చెందిన హర్షల గౌతమ్ అనే యువకుడికి రోడ్డు ప్రమాదంలో గాయలైయాయి. రాజమండ్రి హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కంబాల శ్రీనివాసరావు కోరగా స్పందించిన ఆయన వారి కుటుంబానికి 5 వేలు రూపాయలు, 25 కిలోలు బియ్యం ప్రకటించారు. అలాగే న్యూ అంబేద్కర్ కాలనీకి చెందిన వేదంపూడి ప్రశాంత్ కాళ్లకు ఇన్ఫెక్షన్ వచ్చింది. వారికి కుటుంబానికి 5 వేలు రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. అదే విధంగా పాత గుబ్బాలమ్మ గుడి వీధికి చెందిన వీరశుర్ల కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతనికి 5వేలు రూపాయలు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. బంగాళీపేటకు చెందిన బీజేపీ కార్యకర్త వజ్రంగి మురళి కూతురు శశికళ కాలేజీ ఫీజు కోసం సహాయం అందించాలని కోరగా 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. వాటిని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, దళిత యువత వారికి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెద్దాడ వెంకన్న దొర, తాటికొండ సురేష్, కందికట్ల మూర్తి, కేబుల్ రాజు, బాత ఆనంద్, వజ్రంగి మురళి, వేదంపూడి కిషోర్, దళిత యువత తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మరో రూపం ముదిగొండ వినయ్ కుమార్

ప్రమాదంలో ఉన్నవారికి 'వినయ్' అభయహస్తం!



**ఎటపాక, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** నేటి ఉరుకుల పరుగుల జీవితంలో పక్కవాడు పడిపోతే పట్టించుకోని వారున్న ఈ రోజుల్లో, ఒక యువకుడు మాత్రం తనలోని అసలైన మానవత్వాన్ని చాటుకున్నాడు. రక్తమోడుతున్న అపరిచితులను చూసి చలించిపోయి, ఆపద్బాంధవుడిలా మారి వారి ప్రాణాలను కాపాడాడు. శుక్రవారం ఎటపాక మండలం బాసవాగు సమీపంలో సాయంత్రం సుమారు ఐదు గంటలకు ఒక రోడ్డు ప్రమాదం జరిగింది. పాల్వంచ నుండి చింతూరు వైపు బైక్‌పై వెళ్తున్న ఉదయ్, ముగితి హేమంత్ ఇద్దరు యువకులు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఒకరి మోకాళ్లు ఛిద్రమై తీవ్ర రక్తస్రావం కాగా, మరొకరు స్వల్ప గాయాలతో విలవిల్లాడారు. ఇదే సమయంలో నెల్లిపాక గ్రామానికి చెందిన ముదిగొండ వినయ్, ప్రమాద వార్త తెలియగానే క్షణం కూడా ఆలోచించలేదు, బాధితుల వద్దకు పరుగున వెళ్లారు. గాయాలతో ఉన్నవారిని ఓదార్చి, వారికి ధైర్యం చెబుతూ స్థానిక నెల్లిపాక పిహెచ్సిలో ప్రాథమిక చికిత్స అందించారు.108 వాహనం బిజీగా ఉండటం చేత తన సోదరుడు ఆటోలో మెరుగైన వైద్యం కోసం వెంటనే వారిని భద్రాచలం లోని ఆర్థోపెడిక్ వైద్యులు డా.దేవరాజ్ (జాగృతి) ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేసి, తను కూడా ప్రమాద బాధితులతో ప్రయాణమయ్యాడు. సకాలంలో వైద్యం అందేలా చూశారు."వినయ్ సమయానికి స్పందించకపోయి ఉంటే, పరిస్థితి మరోలా ఉండేది. ఆయన చూపిన చొరవ నిజంగా అభినందనీయం." కేవలం మాటలతో కాకుండా చేతలతో మానవత్వాన్ని చాటిన వినయ్‌ను ఎటపాక మండల ప్రజలు, నెల్లిపాక గ్రామస్తులు ఆకాశానికెత్తుతున్నారు. సమాజంలో ఇలాంటి స్పందించే గుణం ఉన్న యువత ఉండటం గర్వకారణమని పలువురు కొనియాడారు.వినయ్ చేసిన ఈ పని 'మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం' అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు!

## అకాడమిక్ కార్యక్రమంలో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమం







**చాగలమర్రి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కు చెందిన 9వ మరియు 10వ తరగతి విద్యార్థులు, అకాడమిక్ కార్యక్రమాలలో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు.ఈ విజిట్‌లో భాగంగా విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ సబ్జెక్టుకు సంబంధించిన ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ను సందర్శించారు. అక్కడ సబ్ స్టేషన్ పని విధానం, ట్రాన్స్‌ఫార్మర్లు, పవర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ మరియు భద్రతా నియమాలు గురించి వివరించబడింది.ఈ కార్యక్రమంహెడ్మాస్టర్ శ్రీ చీ. జీవయ్య సార్ ఆధ్వర్యంలో, ఇన్చార్జి శ్రీ శాస్త్రి సమన్వయంతో,వొకేషనల్ టీచర్లు శ్రీ జీవీకే రెడ్డి (ఎలక్ట్రానిక్స్ టీచర్), శ్రీ ఈ. బాలయ్య (ఐటీ టీచర్) పాల్గొనగా,ఇతర ఉపాధ్యాయులు:శ్రీ +. మల్లికార్జున శ్రీ పీడీ శ్రీనాథ్ రెడ్డి సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది.విజిట్ సందర్భంగా సబ్ స్టేషన్ ఏ.ఈ శ్రీ కృష్ణయ్య విద్యార్థులకు సాంకేతిక వివరాలు తెలియజేశారు.
ఈ విజిట్ విద్యార్థులకు విద్యాపరంగా ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

## టీడీపీ నుండి వైసీపీలోకి చేరికలు



**నందవరంఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ):** మండలం మాచాపురం గ్రామంలో టీడీపీ నుంచి 21 కుటుంబాలు వైసీపీలో చేరాయి. పార్టీ ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి వీరికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ చేరికల ద్వారా గ్రామంలో పార్టీ మరింత బలోపేతమైందని ఆయన అన్నారు. టీడీపీలో అభివృద్ధి లేదని, పార్టీ కోసం పనిచేసిన వారిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. వైసీపీపై పెరుగుతున్న విశ్వాసానికి ఈ చేరికలే నిదర్శనమని రాజు రెడ్డి పేర్కొన్నారు.

## సైబర్ నేరాలు,మహిళల భద్రత పై అవగాహన-డిఎస్పీ భార్గవి



**నందవరం ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ):** జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి,నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి సిబ్బందితో కలిసి ముగతి గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల భద్రత,రోడ్డు భద్రత మరియు సైబర్ క్రైమ్ లపై చైతన్యం గురించి తెలిపారు.మహిళలపై జరిగే నేరాలు గురించి మహిళా భద్రత,వారి కోసం ప్రత్యేకంగా ఉన్న చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని చిన్నచిన్న విషయాలకు ఆవేశాలు లోను కాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలాని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ భార్గవ్ యాదవ్,టిడిపి గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జన్నార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్



**అన్నమయ్య జిల్లా, ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** రాయచోటిలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ, హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ శ్రీ వి.సి. సజ్జన్నార్, ఐపీఎస్ గారిని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.రాయచోటిలోని స్థానిక గెస్ట్ హౌస్‌లో జరిగిన ఈ భేటీలో, ఎస్పీ గారు సీపీ సజ్జన్నార్ గారికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు ఒక మొక్కను అందజేసి, జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున గౌరవపూర్వక అభినందనలు తెలియజేశారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో జిల్లాలో జరుగుతున్న భద్రతా ఏర్పాట్లు మరియు పలు పోలీస్ సంబంధిత అంశాలపై ఈ సందర్భంగా కాసేపు చర్చించారు.

## అంగజాల వారి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని లక్ష్మీపురంలో టీచర్ అంగజాల రేణుకానంద్ గారు నిర్మించుకున్న నూతన గృహప్రవేశ వేడుక ఈరోజు (శుక్రవారం) వైభవంగా జరిగింది.ఈ వేడుకకు రాజంపేట పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు మరియు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన గృహాన్ని సందర్శించి, రేణుకానంద్ గారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని కోరుకుంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మన్నూరు రాజశేఖర్ మనవరాలు నిరాధ్య పుట్టినరోజు వేడుకల్లో సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** రాయచోటి పట్టణంలోని అజయ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మన్నూరు రాజశేఖర్ గారి మనవరాలు, అఖిల్ - వర్ధిని ల ముద్దుల కుమార్తె నిరాధ్య మొదటి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు, పాపతో కేక్ కట్ చేయించి, స్వయంగా తినిపించి ఆశీస్సులు అందజేశారు. చిన్నారి నిరాధ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన మనసారా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్

జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఇది అత్యంత కీలకమైన అప్‌డేట్. దేశవ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాల్లో నగదు రూపంలో రుసుము చెల్లించే విధానానికి స్వస్తి పలకాలని కేంద్ర ప్రభుత్వం గట్టిగా యోచిస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులు పూర్తిగా రద్దు కానున్నాయి. ఆ తర్వాత టోల్ రుసుములను కేవలం ఫాస్టాగ్ లేదా యూపీఐ వంటి డిజిటల్ మార్గాల ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ సంకేతాలు ఇచ్చింది. ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, టోలింగ్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చడమే ఈ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ఫాస్టాగ్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 98 శాతానికి పైగా వాహనదారులు ఫాస్టాగ్ ద్వారానే టోల్ చెల్లిస్తున్నారు. ఈ విజయమే నగదు రహిత విధానం వైపు అడుగులు వేయడానికి ప్రభుత్వానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఫాస్టాగ్‌తో పాటు, దేశంలోని అన్ని టోల్ ప్లాజాల్లో యూపీఐ ద్వారా చెల్లించే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది ప్రయాణికులకు తక్షణ చెల్లింపునకు మరో మార్గాన్ని అందిస్తోంది. ప్రస్తుతం, వాహనం విండ్‌స్క్రీన్‌పై అతికించిన ఫాస్టాగ్ స్టిక్కర్ ద్వారా టోల్ ప్లాజా వద్ద ఆగకుండానే రుసుము

# పీఎం సూర్య ఘర్ మరియు పిఎం కుసుం కార్యక్రమ అమలులో మంచి పురోగతి సాధించాలి





### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** పీఎం సూర్య ఘర్ మరియు పిఎం కోసం కార్యక్రమాల అమలులో మంచి పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్. అన్నా క్యాంటీన్ల నిర్వహణ, బీసీ ఎస్టీ ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు, మునిసిపల్ సేవలు, పారిశుధ్యం, గంజాయి, శాంతిభద్రతలు తదితర శాఖలపై ప్రజల నుంచి సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, పీఎం కుసుం పీఎం సూర్య ఘర్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అమరావతిలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్ర సచివాలయంలో ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అన్నా క్యాం టీన్ల నిర్వహణ సజావుగా జరగాలని, మునిసిపల్ సేవలు ప్రజలకు సంతృప్తికర స్థాయిలో అందించాలని, శాంతి భద్ర తలపై జీరో టోలరెన్స్ ఉండాలని పేర్కొన్నారు. పీఎం సూర్య ఘర్ మరియు పీఎం కుసుం పథకాలపై మాట్లాడుతూ జిల్లా లలో ఈ పథకాలను వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమా వేశానికి జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు మదనపల్లి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన వెట్టి రమేష్ కుటుంబానికి టీడీపీ ఆర్థిక భరోసా



**కూనవరం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు, సామాన్య ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పార్టీ మండల నాయకులు పునరుద్ఘాటించారు. కూనవరం మండలం చూచిరేవులు గ్రామానికి చెందిన వెట్టి రమేష్ అకాల మరణం చెందడంతో, ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, రాష్ట్ర సంక్షేమ చైర్మన్‌ల ఆదేశాల మేరకు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పార్టీ నాయకులు పరామర్శించారు. కూనవరం మండల అధ్యక్షులు ఎడవెల్లి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు ఆధ్వర్యంలో రమేష్ కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. వారికి ధైర్యం చెబుతూ, తక్షణ సహాయం కింద క్వింటా బియ్యంతో పాటు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ ఎప్పుడూ తోడుగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నాయకులు ఎడవెల్లి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు మాట్లాడుతూ.. ప్రజా సేవయే లక్ష్యంగా ఎమ్మెల్యే శిరీష దేవి సారథ్యంలో మండలంలో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ మరియు పార్టీ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో పార్టీకి చెందిన ముప్పెన బోయిన నాగరాజు (మండల బీసీ సెల్ అధ్యక్షులు),దాసరి నాగేశ్వరరావు (యూనిట్ ఇన్‌చార్జి),బోడ వెంకటేశ్వర్లు, జగన్ విజయ్ (బూత్ ఇన్‌చార్జిలు),మడెం సీతారామయ్య, ఎట్టి శ్రీను (సీనియర్ నాయకులు),చింతం సాయి (తెలుగు యువత నాయకుడు) పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డిఫరెంట్లీ ఏబుల్ క్రికెట్‌లో పామిడి ప్రతిభ జైత్రయాత్ర..

### ఇంటర్ డిస్ట్రిక్ట్ సౌత్ జోన్ టోర్నీలో రన్నర్స్‌గా నిలిచిన పామిడి ఆటగాళ్లు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** డిఫరెంట్లీ ఏబుల్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెలలో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ కడప పట్టణంలోని వైయస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో ఉత్సాహంగా సాగింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన డిఫరెంట్లీ ఏబుల్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ టోర్నీలో పామిడి మండలానికి చెందిన కోయిలదిన్నె సూర్యనారాయణ, కంబ దాసరి మహేష్లు అద్భుత ఆటతీరుతో జట్టును రన్నర్స్‌గా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారు. కీలక దశల్లో వారు చూపిన ఆత్మవిశ్వాసం, పట్టుదల జట్టు విజయయాత్రకు బలమైంది.ఈ విజయంపై పామిడి మండల పాత్రికేయులు 10టీవీ శివ ప్రసాద్, సుమన్ టీవీ రాచేపల్లి శ్రీనివాసులు ఆటగాళ్లను అభినందించారు. రానున్న రోజుల్లో జరగబోయే పోటీల్లో మరింతగా రాణించి, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పామిడి మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.డిఫరెంట్లీ ఏబుల్ క్రీడాకారుల సాధించిన ఈ విజయం యువతకు ప్రేరణగా నిలుస్తోందని, కృషి ఉంటే ఏ అడ్డంకి కూడా విజయానికి అడ్డుకాదని ఈ ఫలితం నిరూపిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.


## దోమల నియంత్రణ ఫ్రైడే డ్రైడే తోనే సాధ్యం

### సబ్ - యూనిట్ ఆఫీసర్ టి. నరసింహా రెడ్డి




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) :** దోమల నియంత్రణ ప్రజల అందరి భాగస్వామ్యం తోనే సాధ్యం అవుతుందని, ప్రతి ఒక్కరు ప్రతి ఇంటిలో ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటిస్తే, దోమలు అభివృద్ధి చెందకుండా నివారించ వచ్చు అని, ప్రతి వక్కరు దోమ తెరలు వాడటం శ్రేయస్కరమని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. బద్వేల్ మండలం తిరువెంగళాపురం గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ఇల్లులు తిరిగి బానలు, ఫ్రిజ్జులు, డ్రమ్ములు, టైర్లను, కూలర్స్ ను పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. కాచి వడగట్టిన నీటిని త్రాగాలని సూచించారు. వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి, వేల రూపాయలు పోగొట్టుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా నరసింహా రెడ్డి మాట్లాడుతూ, దోమల వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధులు వస్తాయన్నారు. ఏ జబ్బులు వచ్చిన భయపడవలసిన అవసరం లేదన్నారు. నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్ లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిలో ప్రతి ఒక్కరూ వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ధోమ!! ఎంత కంత్రీ ధానివే అటు పక్కా ఉంటావు ఇటు పక్కా ఉంటావు చటుక్కున కాటేసిపోతావు అనే పాటను పాడి నరసింహా రెడ్డి పలువురిని అలరింపజేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ హర్షిత , ఏఎన్ఎం వాణి , హెడ్మాస్టర్ వి. రామ్ మోహన్ కె.గురువి రెడ్డి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ఆ ఒక్క పని చేసుంటే సినిమా సూపర్ హిట్ అయ్యేది



టాలీవుడ్ ఇండస్ట్రీలో దర్శకుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో జయంత్ సి. పరాన్జీ ఒకరు. ఈయన తన కెరీర్లో ఎన్నో రీమేక్ మరియు కొత్త కథలతో రూపొందిన సినిమాలకు దర్శకత్వం వహించి విజయాలను సొంతం చేసుకున్నాడు.ఒకానొక సమయంలో ఈయన రీమేక్ సినిమాలకు దర్శకత్వం వహించనని కూడా చెప్పాడు. కానీ ఆ తర్వాత ఓ రీమేక్ సినిమాకు దర్శకత్వం వహించి చేదు అనుభవాన్ని మిగిల్చుకున్నాడు.పవన్ కళ్యాణ్ హీరోగా త్రిష, కృతి కర్బంద హీరోయిన్లుగా రూపొందిన తీన్‌మార్ మూవీని హిందీ ఫిలిం అయిన లవ్ ఆజ్ కల్ చిత్రానికి రీమేక్గా రూపొందించాడు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర ఫ్లాప్ను సొంతం చేసుకుంది. తాజాగా ఈ దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అందులో భాగంగా తీన్‌మార్ సినిమా లవ్ ఆజ్ కల్ అనే హిందీ సినిమాకు రీమేక్గా రూపొందించాం. అలా రెడీ అయిన తర్వాత దానిని తెలుగు నేటివిటీకి తగ్గట్లు అనేక మార్పులు, చేర్పులు చేయాల్సింది, కానీ అలా మేమేమి చేయకుండా రూపొందించాం. ఆ సినిమా ప్రేక్షకులకు పెద్దగా నచ్చలేదు. అదే నేను లవ్ ఆజ్ కల్ సినిమాను పవన్ కళ్యాణ్ తో చేయాలనుకున్న తర్వాత అందుకు తగినట్లు మార్పులు, చేర్పులు చేసుకున్నట్లయితే ప్రేక్షకులను బాగా ఆకట్టుకునేదేమో అని చెప్పుకొచ్చాడు. ఈ సినిమాలో పవన్ రెండు పాత్రల్లో నటించాడు. బండ్ల గణేష్ నిర్మించిన ఈ సినిమాకు మణిశర్మ సంగీతం అందించాడు.

## ఆ మూమెంట్ కోసం నేను ఎదురుచూస్తున్నాను



టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ పెళ్లి గురించి గత కొంత కాలంగా ఎన్నో వార్తలు వస్తూనే ఉన్నాయి. అనుష్క నుండి కృతి సనన్ వరకు ఎంతో మంది హీరోయిన్ల పేర్లు వినిపించినా.. ప్రభాస్ మాత్రం ఎప్పుడూ తన నవ్వు తోనే సమాధానం దాటవేస్తూ వచ్చారు. కానీ తొలిసారిగా ఆయన తన మనసులోని అసలు కోరికను బయటపెట్టి ఫ్యాన్స్‌కు పెద్ద సర్ప్రైజ్ ఇచ్చారు. రీసెంట్‌గా విడుదలైన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా మంచి విజయాన్ని అందుకోవడంతో, ఆ మూవీ టీమ్‌తో ప్రభాస్ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఇంటర్వ్యూలో హీరోయిన్ మానస వారణాసి చమత్కారంగా 'ప్రేమపై మీ అభిప్రాయం ఏంటి డార్లింగ్?' అని అడిగేసరికి ప్రభాస్ కాసేపు సిగ్గుపడ్డారు. 'ఇది నీ పర్సనల్ క్వశ్చన్ కదా' అంటూనే, ఎవరూ ఊహించని సమాధానం ఇచ్చారు. "నిజం చెప్పాలంటే నాకు కూడా ప్రేమలో పడాలని ఉంది. ఆ అద్భుతమైన ఫీలింగ్‌ను అనుభవించాలని ఉంది. ఆ మూమెంట్ కోసం నేను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నాను " అని ప్రభాస్ చెప్పారు. ఈ మాట వినగానే అటు ఇంటర్వ్యూ చేస్తున్న టీమ్, ఇటు సోషల్ మీడియాలో నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఇప్పటి వరకు పెళ్లి అంటే తప్పించుకునే ప్రభాస్, ఇప్పుడు ప్రేమించాలని ఉంది అని చెప్పడం వెనుక ఏదైనా బలమైన సంకేతం ఉందా అని చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం ప్రభాస్ వయస్సు 46 ఏళ్లు. ఆయన వయసు హీరోలంతా పెళ్లిళ్లు చేసుకుని సెటిల్ అయిపోయినా, ప్రభాస్ మాత్రం బాక్సాఫీస్ రికార్డులను వేటాడటంలోనే బిజీగా ఉన్నారు. అయితే తాజా కామెంట్స్ చూస్తుంటే, డార్లింగ్ త్వరలోనే తన జీవితంలోకి ఒక కొత్త వ్యక్తిని ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది.

# ఇండస్ట్రీకి రాకముందు స్రవంతి..



ప్రస్తుతం తెలుగులో యాంకర్ గా మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో స్రవంతి చొక్కారపు ఒకరు. ఈమె కొంతకాలం క్రితం తెలుగు బిగ్ బాస్ షోలోకి ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపును సంపాదించుకుంది.ఆ తర్వాత స్రవంతికి వరుస పెట్టి టీవీ షోలకు, సినిమా ఈవెంట్లకు యాంకరింగ్ చేసే అవకాశం దక్కింది. దానితో ఈమెకు ఒక్కసారిగా క్రేజ్ వచ్చింది. తాజాగా ఈ బ్యూటీ సుహాస్, శివానీ నాగారం జంటగా రూపొందిన హే బల్‌వంత్ అనే చిత్రంలో ఓ కీలకమైన పాత్రలో నటించింది. ఈ సినిమాను ఈరోజు అనగా ఫిబ్రవరి 20వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ సినిమా కోసం ఈ నటి పెద్ద ఎత్తున ప్రచారాలను నిర్వహిస్తూ వచ్చింది. ఆ ప్రచారాలలో ఈమె తనకు చాలా సంవత్సరాల క్రితమే హీరోయిన్గా అవకాశం వచ్చిందని, అంతా ఓకే అయ్యిందని, చెన్నైలో అడ్వాన్స్ కూడా ఇస్తానన్నారని, కానీ అదే సమయంలో తనకు పెళ్లయిందని చెప్పడంతో వారు ఆ తర్వాత తనను సంప్రదించలేదని తెలిపింది. ఇన్నాళ్లకు తనకు హే బల్‌వంత్ మూవీలో అవకాశం వచ్చిందని, దీనితో తనను తాను ప్రూవ్ చేసుకుంటానని చెప్పింది.

ఇక తాజాగా ఈమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలను తెలియజేసింది. తాజాగా స్రవంతి మాట్లాడుతూ... తాను ఇండస్ట్రీలోకి రాకముందు ఒక డైమండ్ స్టోర్లో పనిచేసేదాన్నని, అది చాలా కష్టంగా ఉండేదని, షాప్ లో ఉన్నంతసేపు నిల్చొనే ఉండాలని, అది ఎంతో బాధను కలిగించేదని, కానీ జీవితంలో ఎదగడం కోసం ఎన్నో కష్టాలను అనుభవించానని, ఇక ఆ సమయంలో జీతం తక్కువగానే వచ్చిన ఇన్సెంటివ్స్ మాత్రం బాగా వచ్చేవి, దానితో తన జీవితం గడిచిందని స్రవంతి చెప్పుకొచ్చింది.



# అదెలా సాధ్యం...

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లుగా కొనసాగాలంటే ఫిట్నెస్ అనేది చాలా ముఖ్యమైనది. అద్భుతమైన నటన ఉన్నా కూడా సరైన ఫిట్నెస్ లేనట్లయితే వారికి అవకాశాలు తగ్గే ఛాన్స్ ఉంటుంది.దానితో హీరోయిన్లు తమ బరువును కంట్రోల్లో ఉంచుకోవడం కోసం, ఫిట్ గా ఉండడం కోసం అనేక కసరత్తులు చేస్తారు, అలాగే ఫుడ్ తినే విషయంలో కూడా ఎన్నో నియమ నిబంధనలను పాటిస్తూ ఉంటారు. ఎక్కువ శాతం హీరోయిన్లు ఫ్యాట్ ఫుడ్ కు చాలా దూరంగా ఉంటారు.మరి ముఖ్యంగా కార్బోహైడ్రేట్స్ ఉన్న వంటకాలను దూరం పెడతారు. కానీ ఓ ముద్దుగుమ్మ మాత్రం కార్బోహైడ్రేట్స్ ఉన్న ఫుడ్ ను ఇష్టంగా తింటుందట, కానీ ఆమె ఇప్పటికీ ఎంతో ఫిట్ గా ఉంటూ స్టార్ హీరోయిన్లకు పోటీ ఇస్తుంది. ఆ నటి ఎవరు అనుకుంటున్నారా..? ఆమె మరెవరో కాదు.. రెజీనా కాసాండ్రా. శివ మనసులో శృతి సినిమాతో వెండితెరకు పరిచయం అయిన ఈ చిన్నది చాలా తక్కువ కాలంలోనే మంచి గుర్తింపును దక్కించుకుంది. ప్రస్తుతం కూడా ఈమె మంచి దశలోనే కెరీర్ను ముందుకు సాగిస్తుంది. తాజాగా ఈమె తన ఫుడ్ డైట్ గురించి క్లియర్గా తెలియజేసింది. తనకు సౌత్ వంటకాలు అంటే చాలా ఇష్టం అని, అందులో ముఖ్యంగా రైస్ లేకుంటే భోజనం సంతృప్తి కాదు అని తెలియజేసింది. నేను పక్కా రైస్ లవర్ ని, రోజులో కనీసం కొద్దిపాటి అన్నం అయినా తినాల్సిందే. పప్పు అన్నం, రసం అన్నం, ఇలా ఏదో ఒక రకంగా రోజు నేను తీసుకునే ఆహారంలో రైస్ కచ్చితంగా ఉంటుంది. అది లేకపోతే నా భోజనం అసంతృప్తిగా అనిపిస్తుంది అని చెప్పింది. రైస్ ఎక్కువగా తీసుకున్నప్పటికీ అందుకు తగిన వ్యాయామాలు చేసి మళ్లీ ఫిట్గా ఉంటాను అని రెజీనా చెప్పుకొచ్చింది.



# ధనుష్‌తో అలా చేయాలని కోరికగా ఉంది

టాలీవుడ్ సెన్సేషన్ మృణాల్ ఠాకూర్, కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది.వీరిద్దరూ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నారనే వార్తలు వైరల్ అవ్వడంతో అభిమానుల్లో రకరకాల అనుమానాలు మొదలయ్యాయి. అయితే, ఈ వార్తలపై మృణాల్ ఇప్పటికే స్పందించి క్లారిటీ ఇచ్చినప్పటికీ పుకార్లకు చెక్ పడటం లేదు. వీరిద్దరికి సంబంధించిన ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూనే ఉంది. అంతేకాకుండా.. వారు పలు ఈవెంట్లలో సన్నిహితంగా కనిపించడంపై మళ్ళీ చర్చలు మొదలయ్యాయి. అసలు కలిసి ఒక్క సినిమా కూడా చేయని వీరిద్దరి మధ్య ఇంతటి స్నేహం ఎలా కుదిరిందనే ప్రశ్నలు నెటిజన్ల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ?దొక పెద్ద మిస్టరీగా మారింది. ఈక్రమంలో.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్, ధనుష్‌తో తనకున్న అనుబంధంపై ఆసక్తికర విషయాలను పంచుకుంది."ధనుష్ సార్ తన సినిమా 'తేరే ఇష్క్ మే' షూటింగ్‌లో బిజీగా ఉన్నప్పుడు, నేను ఆయనను 'సన్ ఆఫ్ సర్దార్-2' స్పెషల్ స్క్రీనింగ్ కోసం ఆహ్వానించాను. ఆయన వస్తారని నేను అస్సలు అనుకోలేదు, కానీ ఆయన రావడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని మృణాల్ పేర్కొంది. ధనుష్ వంటి పెద్ద స్టార్ తన ఆహ్వానాన్ని మన్నించి రావడం పట్ల ఆమె తన కృతజ్ఞతను చాటుకుంది. ధనుష్‌పై తనకున్న అభిమానాన్ని మృణాల్ ఎంతో గొప్పగా వివరించింది. "ధనుష్ సార్ ఒక నటుడు మాత్రమే కాదు, ఆయన ఒక అద్భుతమైన సంస్థ . ఆయన గొప్ప గాయకుడు, డ్యాన్సర్, గీత రచయిత, దర్శకుడు కూడా. ఆయనలోని బహుముఖ ప్రజ్ఞను చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. ధనుష్ సర్‌తో కలిసి పనిచేయాలని నాకు కోరికగా ఉంది" అని చెప్పింది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,